# యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)

1-9-52/E/3, రాంనగర్, హైదరాబాద్ - 500 020. (T.S.) INDIA. Ph.: 040-27624030/31, 29704032

# దెబోరా స్వరం

సంపుటి : 12 సంచిక : 1 | జనవరి - ఫిబ్రవరి 2019 | విడి ప్రతి వెల రూ. 5/-


హృదయ పరీక్ష శీర్షిక నుండి...

## 19. పిరికితనము



జాయ్ చెరియన్

**సంపాదకురాలి కలమునుండి...**

**'దెబోరాస్వరం'** పాఠకులకందరికి క్రీస్తు నామములో శుభములు.

భయము, **పిరికితనము** ప్రతి మానవునిలో స్వాభావికముగా ఉంటాయి గాని దైవశక్తిద్వారా వాటిని జయించాలి. పిరికితనము నీలో ఉంటే నిన్ను బలహీనుడిగా, చేతకానివాడిగా, అసమర్ధుడిగా చేస్తుంది. అందుకే నీలోనుండి పిరికితనము తొలగించుకోవాలి. కొందరు ప్రతి విషయమునకు భయపడుతుంటారు. పిరికివాడు దినమునకు వెయ్యిసార్లు చస్తాడట. విశ్వాసి పిరికివాడుగా ఉండకూడదు, దేనికీ భయపడకూడదు. దేవుడు మనకు శక్తియు ప్రేమయు ఇంద్రియ నిగ్రహముగల ఆత్మనే యిచ్చాడుగాని పిరికితనముగల ఆత్మనివ్వలేదు.

**"దేవుడు మనకు శక్తియు ప్రేమయు, ఇంద్రియ నిగ్రహమునుగల ఆత్మనే యిచ్చెను గాని పిరికితనముగల ఆత్మ నియ్యలేదు."**

- 2 తిమోతి 1:7

నీ వ్యక్తిగత జీవితములో, కుటుంబ జీవితములో, సేవా జీవితములో సమర్ధవంతముగా ఉండాలంటే పిరికితనము తొలగించుకోవాలి. దేవునిబట్టి ధైర్యము తెచ్చుకోవాలి. దేవుని వాగ్దానములు, మాటలు జ్ఞాపకము చేసికోవాలి. ఎప్పుడైతే దేవునిబట్టి ధైర్యము తెచ్చుకుంటావో అప్పుడు నిన్ను దేవుని శక్తి ఆవరిస్తుంది. మనము ఓడిపోయినవారముగా ఉండము గాని అన్నిటిలో అత్యధిక విజయము పొందుతాము. పరిశుద్ధాత్మ దేవుడు నీకు సహాయకుడిగా ఉండి నిన్ను బలపరుస్తాడు.

దావీదు భక్తుడు అతడికి కలిగిన శ్రమలో ఏడ్చుటకు శక్తిలేనంత బిగ్గరగా ఏడ్చాడు కాని తిరిగి దేవునిబట్టి ధైర్యము తెచ్చుకున్నాడు. శక్తి పొందాడు. అందుకే **"నేను యెహోవాయొద్ద విచారణచేయగా ఆయన నాకుత్తరమిచ్చెను నాకు కలిగిన భయములన్నిటిలోనుండి ఆయన నన్ను తప్పించెను."** - కీర్తనలు 34:4 అని అంటున్నాడు.

అన్యజనులకు దేవుని వాక్యము లేనందున సమస్యలతో తడబడతారు. శ్రమలలో దిక్కుతోచక వాటిని ఎదుర్కొనే మనోబలము, ధైర్యములేక ఆత్మహత్య చేసికుంటారు. పిరికివారే ఆత్మహత్య చేసికుంటారు. ఆత్మహత్య పాపము. వారికి జీవితములో ఎదురయ్యే సమస్యలు తట్టుకోవడానికి శక్తి ఉండదు. రక్షింపబడిన దేవుని బిడ్డలకు, విశ్వాసులకు దేవునియందు గొప్ప నిరీక్షణ ఉంది. శ్రమలలో దేవుడు తోడైయుండి ఆ శ్రమలనుండి నిన్ను విడిపిస్తాడు. దేవుని సెలవు లేకుండ మన జీవితములో ఏదీ సంభవించదు. దేవుని ప్రేమించువారికి అనగా ఆయన సంకల్పముచొప్పున పిలువబడినవారికి సమస్తము సమకూడి జరుగుతాయి గనుక దేనికీ భయపడే అవసరములేదు. దేవుని సెలవు లేకుండా నీ తలవెంట్రుకలలో ఒక్కటైనను నేలరాలదు. కాబట్టి నీ విశ్వాసయాత్రలో ధైర్యముగా ముందుకు సాగాలి.

**"నాయందు మీకు సమాధానము కలుగునట్లు ఈ మాటలు మీతో చెప్పుచున్నాను. లోకములో మీకు శ్రమ కలుగును; అయినను ధైర్యము తెచ్చుకొనుడి, నేను లోకమును జయించి యున్నానని చెప్పెను."**

- యోహాను 16:33

ఒకసారి వార్తాపత్రికలో ఒకవార్త చదివాను. తల్లి, ఇద్దరు ఆడపిల్లలతో పెద్ద భవనములో ఉంటున్నారు. వారు ధనవంతులు. వారికి ఏ కొదువలేదు. కొద్ది కాలము క్రితము ఆ యింటి యజమానుడు గుండెపోటుతో మరణించాడు. అప్పటినుండి వారు భయభ్రాంతులకు లోనై పిరికితనముతో ఇంటినుండి బయటకు రాకుండ ఎవరితో కలువకుండ తలుపులు బిగించుకొని లోపలే ఒంటరిగా ఉండేవారు. ఇంట్లో ఉన్న చెత్తకూడ బయట పడవేసేవారుకాదట. ముగ్గురూ ఆహారము లేకుండ క్రుంగిపోయి చివరకు చనిపోయారు. పిరికితనమనే దయ్యపు ఆత్మచేత బందీలయిపోయి చనిపోయారు. ఇరుగుపొరుగువారు వారు కనబడటము లేదనుకుంటుండగా ఆ భవనమునుండి కుళ్లిపోయిన మురుగువాసన వస్తుండగా వెళ్లిచూస్తే వారి దేహములు కుళ్లిపోయి వాసన కొడుతున్నాయి. వారు తమ సూసైడ్ నోట్‌లో మాకు అన్నీ ఉన్నాయి గాని జీవితములో బ్రతికే ధైర్యము లేదని వ్రాశారట. పిరికితనముతో ప్రాణములు తీసికున్నారు. దేవుని కలిగిన

మనమెంత ధన్యులము! ఎంతో మంది రక్షింపబడిన దేవుని బిడ్డలు వారి భర్తలను కోల్పోయినా అధైర్యపడక నిరాశ, నిస్పృహలకు లోనవకుండ నన్ను సృష్టించినవాడు నాకు భర్తయై యున్నాడని ధైర్యము తెచ్చుకొని జీవిత ప్రయాణములో ముందుకు సాగిపోతున్నారు. తల్లిదండ్రియై పిల్లలను పోషిస్తున్నారు. దైవకార్యములు చేస్తున్నారు. విశ్వాసముతో సాగిపోతున్నారు.

దేవుడు నీకు సేవా దర్శనమిస్తే కావలసిన వనరులనిస్తాడు; కుటుంబమునిస్తే దానిని చక్కగా నడిపించే శక్తి, సామర్థ్యము నిస్తాడు. పిల్లలను ఇస్తే వారిని పోషిస్తాడు. నీ మధ్య నీ పిల్లలను ఆశీర్వదిస్తాడు. నీకు ఏ కీడు తగులదనే విశ్వాసముతో ధైర్యముగా ఉండాలి. యేసు ప్రభువు పునరుత్థానుడై ఆరోహణమగునప్పుడు – మీరు పరిశుద్ధాత్మ శక్తిని పొందేవరకు యెరూషలేములో కనిపెట్టి యుండుమని శిష్యులకు చెపుతాడు. ఎందుకంటే పరిశుద్ధాత్మ శక్తి లేకపోతే ఓడిపోతాము. సేవ చేయాలన్నా, సంఘము నడిపించాలన్నా, కుటుంబమును నడిపించాలన్నా నీకు పరిశుద్ధాత్మ శక్తి ఎంతో అవసరము. నీ జీవితములో ఎదురయ్యే నిందలు సహిస్తూ, అవమానములు భరిస్తూ, ఆటంకములు పడద్రోస్తూ ధైర్యముగా దేవుని చిత్తము నెరవేర్చాలంటే పరిశుద్ధాత్మతో నింపబడాలి. మనుష్యులు పెట్టే నిందలకు భయపడితే ముందుకు సాగలేవు. పిరికితనము నీలో ఉంటే ఏ పని చేయలేవు. ఉపద్రవములు, నిందలు, హింసలు, కరవు, రోగము ఏదైనా ధైర్యముగా ఎదుర్కోవాలి. కొందరికి అనారోగ్యత సంభవిస్తే ఈ రోగము చంపివేస్తుందని భయపడతారు. భయపడకుండ ప్రార్థన చేయాలి. స్వస్థత దేవునియొద్ద నుండే వస్తుంది. సర్వశక్తిగల దేవుడు, స్వస్థపరచే దేవుడు చిన్న రోగమైనా, పెద్ద రోగమైనా నిన్ను స్వస్థపరుస్తాడు. ఆయనకు అసాధ్యమైనది, ఆయన శక్తికి మించిన కార్యమేదీ లేదని గ్రహించాలి. ధైర్యముగా ఉండాలి. సమస్యలనుండి తప్పించుకొని పారిపోవడము కాదు. కాని సమస్యలలో ధైర్యముగా నిలబడి వాటిని పరిష్కరించుకొనే శక్తిని పొందాలి. ఈ లోకములో మీకు శ్రమ కలుగుతుంది. అయినను ధైర్యము తెచ్చుకొనుడి; లోకమును జయించిన జయశాలియైన ప్రభువు మనతో ఉండగా భయమెందుకు? పిరికివారు దేవుని కయిష్టులు. పిరికివారు దేవుని రాజ్యములో ప్రవేశించరు. కాబట్టి క్రీస్తుయొక్క మంచి సైనికునివలె ధైర్యముతో ముందుకు సాగాలి.

**"క్రీస్తుయేసుయొక్క మంచి సైనికునివలె నాతోకూడ శ్రమను అనుభవించుము."** – 2 తిమోతి 2:3 అని అపొ.పౌలు తన ఆత్మీయ కుమారుడైన తిమోతిని ఆదేశిస్తున్నాడు. సైనికులు ఏ విధముగా దేశరక్షణ కొరకు పోరాడటానికి సిద్ధముగా ఉంటారో అలాగే విశ్వాసులు ప్రభువు యొక్క మహాశక్తిని బట్టి అపవాదిని ఎదురించుటకు క్రీస్తుయొక్క మంచి సైనికునివలె పోరాడుతూ ధైర్యముగా సాగిపోవాలి.

**"పిరికివారును, అవిశ్వాసులును, అసహ్యులును, నరహంతకులును, వ్యభిచారులును, మాంత్రికులును, విగ్రహారాధకులును, అబద్ధికులందరును అగ్నిగంధకములతో మండు గుండములో పాలుపొందుదురు; ఇది రెండవ మరణము."** – ప్రకటన 21:8

నరకమునకు వెళ్లేవారి జాబితాలో మొదట పిరికివారే ఉన్నారు. పిరికివారు అగ్నిగంధకములతో మండు గుండములో పడతారు. దేవుని దృష్టిలో పిరికితనము మహాపాపము. గొప్ప దేవుడిని కలిగియుండి, పిరికివారుగా ప్రతి విషయమును అనుమానిస్తే దేవునికి వ్యతిరేకముగా పాపము చేసినట్లే అవుతుంది. దేవునిపై అచంచలమైన విశ్వాసముంటే నీలో పిరికితనముండదు. అసాధ్యమైన కార్యములనుకూడ దేవుడు సాధ్యపరుస్తాడు అని నమ్మాలి. దేవుడి చిత్తానుసారమైన ప్రతి ప్రార్థనకు ఆయన జవాబిస్తాడని విశ్వసించి, ప్రార్థించాలి.

**"ప్రియులారా, మిమ్మును శోధించుటకు మీకు కలుగుచున్న అగ్నివంటి మహాశ్రమనుగూర్చి మీకేదో యొక వింత సంభవించునట్లు ఆశ్చర్యపడకుడి. క్రీస్తు మహిమ బయలుపరచబడినప్పుడు మీరు మహానందముతో సంతోషించు నిమిత్తము, క్రీస్తు శ్రమలలో మీరు పాలివారై యున్నంతగా సంతోషించుడి. క్రీస్తు నామము నిమిత్తము మీరు నిందపాలైనయెడల మహిమాస్వరూపియైన ఆత్మ, అనగా దేవుని ఆత్మ, మీమీద నిలుచుచున్నాడు గనుక మీరు ధన్యులు."**– 1 పేతురు 4:12–14

ఈ లోకములో శ్రమలు తప్పక కలుగుతాయి. శ్రమలలో పిరికితనముతో భయపడక ధైర్యముగా ఉండాలి. దేవుడు శ్రమలలో మనలను ఒంటరిగా వదిలిపెట్టడు. షద్రకు, మేషాకు, అబేద్నెగోలను అగ్ని గుండములో పడవేసినప్పుడు నాలుగవ వ్యక్తిగా దేవుడు వారి మధ్య ఉండి అగ్నివాసన అంటకుండ వారిని కాపాడాడు. దేవునిబట్టి విశ్వాసులు ధైర్యము తెచ్చుకోవాలి. ప్రతి దానికి భయపడవద్దు. భయపడుటవలన మనుష్యులకు ఉరి వస్తుంది. యెహోవాయందు నమ్మకముంచువారు సురక్షితముగా ఉంటారు. ఏది జరుగుతుందని నీవు భయపడతావో అదే నీకు జరుగుతుంది. జాగ్రత్త!

**"ఏది వచ్చునని నేను బహుగా భయపడితినో అదియే నాకు సంభవించుచున్నది. నాకు భీతి పుట్టించినదే నామీదికి వచ్చుచున్నది."**
– యోబు 3:25

మనము దేవునికే భయపడాలి. మరి దేనికీ భయపడకూడదు. పిరికివాడు రోజుకు వెయ్యిసార్లు చనిపోతాడు గాని నీతిమంతుడు, ధైర్యవంతుడు ఒక్కసారే చనిపోతాడు. విశ్వాసులకు మరణముకూడ పరలోకమునకు వెళ్లడానికి మార్గమైపోతుంది. శరీరము మట్టిలో కలిసిపోతుంది గాని ఆత్మ దేవునియొద్దకు వెళుతుంది. విశ్వాసి మరణమునకు భయపడకూడదు.

ఒకరోజు ఒక తల్లి నాకు ఫోన్ చేసి – అమ్మా, మీరు నాకొరకు ప్రార్థించాలి, నేను చనిపోతానేమోనన్న భయం నన్ను క్రుంగదీస్తుంది అని భయపడుతూ చెప్పింది. నేను ఆ గృహమునకు వెళ్లి తలుపు తట్టినప్పుడు పనిమనిషి తలుపు తీసింది. ఆ తల్లి బెడ్రూమ్‌లో ఒక మూలకు భయముతో వణికిపోతు కూర్చొని యున్నది. ఆమెకు భర్త లేడు. పిల్లలు ఉద్యోగరీత్యా దూరముగా ఉంటున్నారు. ఈ తల్లి ఎందుకు భయపడుతుందంటే – నేను చనిపోతే నా ఆస్తి అంతా ఎవరి వశమవుతుంది? నాకెవరూ లేరు నేను ఒంటరిగా ఉన్నానని దిగులుపడుతుంది. నేను నూనెరాచి ప్రార్థించి ఆమెను కౌన్సెలింగ్ చేశాను. దేవుడు ఆమెకు విడుదల ఇచ్చాడు. దేవునికి స్తోత్రం! దేవుడు ఈ లోకమునకు వెలుగుగా ఉండాలని విశ్వాసులను నియమించాడు. ప్రార్థనతో దేవుని వాక్యముతో ఇతరులలో ఉన్న భయమును పారద్రోలాలి

గాని మనమే భయపడితే ఎలా? పిరికివారు దేవుని శక్తిని ఆశ్రయించరు గాని కలవరముతో మంత్రశక్తుల తట్టు, శకునగాండ్ర తట్టు తిరుగుతుంటారు. అయ్యో, అట్టివారికి శ్రమ అని దేవుని వాక్యములో ఉంది. యెహోవాను విడిచి వేరొకని అనుసరించువారికి శ్రమలు విస్తరిస్తాయి. కాబట్టి పిరికితనము నీలో ఉంటే తొలగించుకోవాలి. దేవుడు మనకు శక్తియు ప్రేమయు ఇంద్రియ నిగ్రహముగల ఆత్మ నిచ్చాడు.

పిరికివారు పరిశుద్ధాత్మతో నింపబడితే దేవునికొరకు గొప్ప కార్యములు చేస్తారు. పేతురు యేసుప్రభువుతో 3½ సంవత్సరాలు నడిచాడు గాని ప్రభువు సిలువ దగ్గర నిలువలేక యూదులకు భయపడి పారిపోయాడు. ప్రభువు ఎవరో నాకు తెలియదు, నేను అతనిని ఎరుగనే ఎరుగనని ముమ్మారు బొంకాడు. ప్రభువు పునరుత్థానుడయ్యాడని మరియ చెప్పినప్పుడు సమాధి దగ్గరకు వచ్చి చూసి వెళ్లిపోతాడు. ప్రాణభయముతో దాగి యుంటాడు. అలాంటి పిరికి పేతురు పరిశుద్ధాత్మచేత నింపబడినప్పుడు అనేకమైన గొప్ప కార్యములు చేశాడు. ఏ యూదులకు భయపడి పారిపోయాడో ఆ యూదులకు ధైర్యముగా సువార్త ప్రకటించాడు. పేతురు ప్రసంగమునకు ఐదు వేలమంది రక్షింపబడ్డారు. యేసుక్రీస్తు నామములో తప్ప మరి ఏ నామములో రక్షణ లేదని నిర్భయముగా ప్రకటిస్తున్నాడు. ప్రభువుకొరకు హతసాక్షిగా మారిపోయాడు. సిలువ దగ్గర నిలబడటానికి భయపడినవాడు ప్రభువుకొరకు తలక్రిందులుగా సిలువ వేయబడ్డాడు. పరిశుద్ధాత్మతో నింపబడితే దేనికీ భయపడవు. పరిశుద్ధాత్మ సహాయంద్వారా గొప్ప కార్యములు చేస్తావు.

**“యెహోవా దూత వచ్చి అబీయెజ్రీయుడైన యోవాషునకు కలిగిన ఒఫ్రాలోని మస్తకివృక్షము క్రింద కూర్చుండెను. యోవాషు కుమారుడైన గిద్యోను మిద్యానీయులకు మరుగైయుండునట్లు గానుగచాటున గోధుమలను దుళ్లగొట్టుచుండగా, యెహోవా దూత అతనికి కనబడి – పరాక్రమముగల బలాఢ్యుడా, యెహోవా నీకు తోడైయున్నాడని అతనితో అనగా.”**

– న్యాయాధి. 6:11,12

దేవునిచేత ఏర్పాటైన గిద్యోను శత్రువులకు భయపడి గానుగ చాటున గోధుమలను దుళ్లగొడుతున్నాడు. శత్రువులను ఎదుర్కొనే ధైర్యము లేక పిరికివాడుగా ఉన్న గిద్యోనుకు యెహోవా దూత కనబడి పరాక్రమము గల బలాఢ్యుడా అంటూ పిలుస్తున్నాడు. యెహోవా అతనికి తోడైయున్నాడు. గనుక అతడు బలాఢ్యుడే. ఆయన బలహీనులకు బలమిచ్చే దేవుడు, శక్తిహీనులకు బలాభివృద్ధి కలుగజేసేవాడు. అందుకే నీ బలహీనతల తట్టుకాక దేవుని బలముతట్టు చూడాలి. అందుకే అపొ.పౌలు – నన్ను బలపరచువానినిబట్టి నేను సమస్తము చేయగలను అంటున్నాడు. కావున దేనికీ భయపడక ధైర్యముగా ఉండాలి.

ఏలీయా ప్రవక్త యెజెబెలు రాణికి భయపడుతున్నాడు. ఆమె అతని ప్రాణము తీస్తానని బెదిరిస్తుంది. ఏలీయా ప్రార్థన చేస్తే ఆకాశమునుండి అగ్ని దిగివచ్చింది. 3½ సంవత్సరాలు వర్షము కురవకుండ ఆగిపోయింది. తిరిగి ప్రార్థించినప్పుడు వర్షము కురిసింది. ప్రకృతిమీద అధికారముగల గొప్ప ప్రవక్త ఒక స్త్రీకి భయపడి పారిపోతున్నాడు.

**“తాను ఒక దినప్రయాణము అరణ్యములోనికి పోయి యొక బదరీవృక్షముక్రింద కూర్చుండి, మరణాపేక్షగలవాడై – యెహోవా, నా పితరులకంటె నేను ఎక్కువవాడను కాను; ఇంతమట్టుకు చాలును, నా ప్రాణము తీసికొనుము అని ప్రార్థనచేసెను.”** – 1 రాజులు 19:4

అంత గొప్ప ప్రవక్త ఇక చాలు నా ప్రాణము తీసికోమని ప్రార్థన చేస్తున్నాడు. కాని దేవుని దూత అతనియొద్దకు వచ్చి ఆహారము ఇచ్చి అతనిని బలపరచి నీ శక్తికి మించిన ప్రయాణము నీకు సిద్ధముగా ఉంది. భయపడకుమని అభయమిచ్చి, ధైర్యపరుస్తాడు. ఒక్క పూట ఆహారము వలన 40 దినములు ప్రయాణము చేయడానికి దేవుడు శక్తి నిచ్చాడు. నిన్ను బట్టి కాదు నీలో నున్న దేవునిబట్టి ధైర్యము తెచ్చుకొని ముందుకు సాగాలి. నా ప్రాణము తీసికో, చస్తే బాగుండు అని పిరికివారే అంటారు. అలాంటి పిరికి మాటలు పలుకకుండ నీ దేవుడెంత గొప్పవాడు, ఆయన శక్తి ఎంత గొప్పదో తలచుకొని అట్టి దేవుని కలిగిన నీవు ధైర్యముగా ఉండాలి. పిరికితనమును తొలగించుకోవాలి.

**ప్రార్థన:** ప్రభువా, మా హృదయములోనుండి పిరికితనమును తొలగించి ధైర్యము దయచేయండి. పిరికివారు నీకసహ్యులు అని అట్టివారు అగ్ని గంధకములతో మండు గుండములో పడి నిత్యనరకాగ్ని పాలవుతారు కాబట్టి మాలో నుండి పిరికితనముగల ఆత్మను తీసివేసి, ధైర్యము, శక్తి, ప్రేమయు ఇంద్రియ నిగ్రహముగల ఆత్మను అనుగ్రహించుమని యేసు నామములో అడుగుతున్నాము తండ్రీ. ఆమేన్!


**దయచేసి గమనించండి**

**UPF Ph. 040-27624030 27624031, 29704032**

“యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్” పరిచర్యలకు మీరు పంపదలచిన విరాళాలను చెక్ ద్వారా, డి.డి. ద్వారా మరియు ఆన్‌లైన్ బ్యాంకు ద్వారా మాకు పంపగలరు.

**యు.పి.ఎఫ్. ఆఫీసులో స్వైపింగ్ మిషన్ అందుబాటులో ఉంది.**

మీరు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని దేవుని సేవలో తోడ్పడగలరు.

బ్యాంకు మరియు ఖాతా వివరాలు :

**United Peoples Fellowship, Current a/c no. 133911100000946 Andhra Bank, Ramnagar.**

**IFSC Code ANDB0001339** ఐ.ఎఫ్.ఎస్.సి. కోడ్ **ANDB0001339**

ఆన్‌లైన్ ద్వారా విరాళము పంపేవారు పంపిన తేది, పూర్తి పేరు, చిరునామా, ఫోన్ నెంబర్ తెలియపరచగలరు.

# దేవుని సహస్రనామములు

గత సంచిక తరువాయి...

## 285. అక్షయుడు - 1 తిమోతి 1:17

**"సకల యుగములలో రాజైయుండి, అక్షయుడును అదృశ్యుడునగు అద్వితీయ దేవునికి ఘనతయు మహిమయు యుగయుగములు కలుగును గాక. ఆమేన్."** - 1 తిమోతి 1:17

పౌలు భక్తుడు తన ఆత్మీయ కుమారుడైన తిమోతికి వ్రాస్తూ యేసు ప్రభువును కొనియాడుతున్నాడు, స్తుతిస్తున్నాడు. ఆయన సకల యుగములకు రాజని, సమీపింపరాని తేజస్సులో వసియించే వాడని అక్షయుడును అదృశ్యుడును, అద్వితీయ దేవునికి ఘనత, మహిమ ప్రభావము యుగయుగములకు కలుగును గాక అంటూ దేవుని మహిమ పరుస్తున్నాడు. ఎందుకంటే పరమపాపియైన నన్ను, పాపులలో ప్రధానుడనైన నన్ను హింసకుడు, దూషకుడు, సంఘమును పాడుచేసిన నన్ను ఆయన రక్షకుడై అరుదెంచి దర్శనమిచ్చి నన్ను మార్చి పరిశుద్ధునిగా చేశాడు. అందుకే దేవుని కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నాను.

**"పాపులను రక్షించుటకు క్రీస్తుయేసు లోకమునకు వచ్చెనను వాక్యము నమ్మతగినదియు పూర్ణాంగీకారమునకు యోగ్యమైనదియునై యున్నది. అట్టివారిలో నేను ప్రధానుడను. అయినను నిత్యజీవము నిమిత్తము తనను విశ్వసింపబోవువారికి నేను మాదిరిగా ఉండులాగున యేసుక్రీస్తు తన పూర్ణమైన దీర్ఘశాంతమును ఆ ప్రధానపాపినైన నాయందు కనుపరచునట్లు నేను కనికరింపబడితిని."** - 1 తిమోతి 1:15,16

'అక్షయుడు' అంటే క్షయము లేనివాడు, నశింపనివాడని అర్థము. ఆయనకు అంతము లేదు. ఆయన నిత్యజీవము కలిగినవాడు. ఆయన ఈ లోకమునకు ఎందుకు వచ్చాడంటే నశించిపోయేవారిని వెదకి రక్షించి నిత్యజీవమునకు వారసులుగా చేసి, అక్షయతను యివ్వడానికే వచ్చాడు. దేవుడు లోకమును ఎంతో ప్రేమించాడు. అందుకే ఎవరును నశించకుండ తన ప్రియకుమారుని ఈలోకానికి పంపించాడు.

**"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను."** - యోహాను 3:16

అంటే యేసుప్రభువును ఎప్పుడైతే స్వంతరక్షకునిగా అంగీకరిస్తావో, అప్పుడే నిత్యజీవమునకు వారసుడవైపోతావు. శరీరము నశిస్తుంది కాని ఆత్మకు మరణము లేదు. కడబూర మ్రోగగానే యేసుప్రభువునందు విశ్వాసముంచి మృతులైనవారు అక్షయులుగా లేపబడతారు.

**"సహోదరులారా, నేను చెప్పునది ఏమనగా రక్తమాంసములు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొన నేరవు; క్షయత అక్షయతను స్వతంత్రించు కొనదు. ఇదిగో మీకు ఒక మర్మము తెలుపుచున్నాను; మన మందరము నిద్రించము గాని నిమిషములో, ఒక రెప్ప పాటున, కడబూర మ్రోగగానే మనమందరము మార్పు పొందుదుము. బూర మ్రోగును; అప్పుడు మృతులు అక్షయులుగా లేపబడుదురు, మనము మార్పు పొందుదుము. క్షయమైన యీ శరీరము అక్షయతను ధరించుకొనవలసి యున్నది; మర్త్యమైన యీ శరీరము అమర్త్యతను ధరించుకొనవలసియున్నది. ఈ క్షయమైనది అక్షయతను ధరించుకొనినప్పుడు, ఈ మర్త్యమైనది అమర్త్యతను ధరించుకొనినప్పుడు, - విజయమందు మరణము మ్రింగివేయబడెను అని వ్రాయబడిన వాక్యము నెరవేరును."** - 1 కొరింథీ. 15:50-54

**'అక్షయుడు'** అంటే చావు లేనివాడని అర్థము. ఆయన సిలువలో మరణించాడు. సమాధిలో పెట్టారు. కాని మూడవ రోజున మరణమును జయించి తిరిగి పునరుత్థానుడయ్యాడు. ఆయన సజీవుడై లేచాడు. అందుకే ఆయన నామము అక్షయుడు. ఆయన తనయందు విశ్వాసముంచినవారికి తన సమృద్ధియైన జీవము నిస్తాడు.

**"అందుకు యేసు - పునరుత్థానమును జీవమును నేనే; నాయందు విశ్వాస ముంచువాడు చనిపోయినను బ్రదుకును; బ్రదికి నాయందు విశ్వాసముంచు ప్రతివాడును ఎన్నటికిని చనిపోడు."** - యోహాను 11:25,26

విశ్వాసులు ఎవరైనా మరణించినప్పుడు ప్రభువునందు నిద్రించారు అని వ్రాస్తారు. అంటే నిద్రపోయినవారు తప్పక తిరిగిలేస్తారని అర్థము. మనకు కలవరము లేదు. మనకొక శుభకరమైన నిరీక్షణ ఉంది ప్రభువు నందుండి నిద్రించినవారిని దేవుడు అక్షయుడుగా తిరిగి లేపుతాడని. ఆయన తన అక్షయతను మనకు అనుగ్రహించి నిత్యజీవమునకు వారసులుగా చేశాడు. మనలను మరణముద్వారా విడిచిన ప్రియులను తిరిగి చూస్తామనే సంతోషము నిరీక్షణ ప్రభువునందు కలిగియున్నాము. నాకుకూడ ఒక నిరీక్షణ చనిపోయిన నా ప్రథమ కుమార్తెను తిరిగి చూస్తానని, ఎందుకంటే ఆయన అక్షయుడు. కాబట్టి ఆయనయందు విశ్వాసముంచినవాడు చనిపోయినను తిరిగి బ్రదుకుతారు.

సిలువ మరణముద్వారా సాతాను లోకమును జయించాననుకున్నాడు. కాని యేసుప్రభువు సిలువలో సాతాను తలను చితుకత్రొక్కాడు. మరణముపై విజయము పొందాడు. అందుకే మనకు మరణభయము లేదు. ఆయన బ్రదుకుతున్నాడు జీవిస్తున్నాడు కనుక మనలను జీవింపచేస్తాడు. నిత్యజీవమునకు వారసులమైపోయాము.

**అక్షయుడు** అనే నామము ధ్యానించిన తరువాత దేనికీ భయపడ కూడదు. ఒక రోజు మధ్యాహ్నము ఒక సేవకురాలితో మాట్లాడాను. ఆమె చాలా భయపడుతుంది. ఇతరులకు ధైర్యము చెప్పాల్సిన నీవెందుకు ఇంతగా భయపడుతున్నావని అడిగాను. ఆ సహోదరి నాతో నాకిప్పుడు 56 సం॥లు. ఏదైనా రోగము వచ్చి పడక పడతానేమో. మరణిస్తానేమో అంది. ఆ సహోదరిని గద్దించాను. నీవు దేనికి బహుగా భయపడితే అదే నీ మీదకు వస్తుంది. నీతిమంతులు విశ్వాసము మూలముగా బ్రదుకుతారని చెప్పాను. దేవుని ఆశ్రయించు. గతకాలములో ఆయన నీకు చేసిన మేళ్లు జ్ఞాపకము చేసికో. అప్పుడు నీ విశ్వాసము పెరిగిపోతుంది. నీతిమంతులు సింహము వలె ధైర్యముగా ఉండాలి. ఆయన సెలవులేకుండా మన తలవెంద్రుకలలో ఒకటైనను నేలరాలదు. ఒకవేళ మరణించడము దైవచిత్తమైతే క్షయమైన యీ శరీరమనే గూడును విడిచి ఆత్మ నిత్యత్వములోకి చేరుతుంది. ఆయన

అక్షయుడు. ఆయనయందు విశ్వాసముంచువారు ఎవరును నశింపక నిత్యజీవము పొందుతాము. దేవునికి స్తోత్రము! నీ గృహములో పాపములతో చనిపోయిన స్థితిలో ఎవరైనా ఉంటే లేదా మరణ భయముతో ఉంటే – అక్షయుడనే నామముతో దేవుని స్తుతించి ప్రార్థించు. అక్షయుడవైన దేవా, వారి ఆత్మలు నిత్యమరణమునకు నిత్యనరకాగ్ని పాలుకాకుండ వారిని రక్షించి నిత్యజీవము అనుగ్రహించుమని ప్రార్థించు.

## 286. అదృశ్యుడు – 1 తిమోతి 1:17

**"సకల యుగములలో రాజైయుండి, అక్షయుడును అదృశ్యుడునగు అద్వితీయ దేవునికి ఘనతయు మహిమయు యుగయుగములు కలుగును గాక ఆమేన్."** – 1 తిమోతి 1:17

'అదృశ్యుడు' అంటే మన కన్నులకు కనిపించనివాడని అర్థము. మన పాపపు నేత్రాలకు పరమ పరిశుద్ధుడైన దేవుడు కనిపించడు. మనము అక్షరాలా దేవుని రూపములను చూడలేము గాని మన జీవితములో ఆయన జరిగించే కార్యములు చూస్తాము. ఎందుకంటే దేవుడు ఆత్మస్వరూపి. అందుకే హృదయశుద్ధి గలవారు ధన్యులు; వారు దేవుని చూచెదరని కొండమీది ప్రసంగములో యేసు ప్రభువు శిష్యులకు బోధించాడు.

నేను చిన్నప్పుడు మా నాన్నగారిని అడిగాను హృదయశుద్ధి గలవారు దేవుని చూస్తారు అంటే నా హృదయము క్లీన్‌గా ఉంచుకుంటే దేవుడిని నేను చూస్తానా? నాకు దేవుడు కనిపిస్తాడా? అని. అప్పుడు మా నాన్నగారు చక్కగా విశదీకరించారు. హృదయశుద్ధి అంటే హార్ట్ క్లీన్‌గా పెట్టుకోవడము కాదు నీ హృదయములో ఎలాంటి పాపపు తలంపులు రానీయకూడదు. ఏ పాపము చేయకుండా పవిత్రముగా ఉండి నీవు ప్రార్థనచేస్తే నీ ప్రార్థన దేవుడు వింటాడు. దేవుడు కనిపించడు. ఆయన ఆత్మ స్వరూపి. కాని ఆయన జరిగించే కార్యములు నీవు కన్నులారా చూస్తావు. ఏవిధముగా నీవు విద్యుచ్ఛక్తిని చూడలేవు గాని దానిద్వారా జరిగే కార్యములు చూస్తావు. ఫ్యాన్ తిరుగుతుంది లైట్ వెలుగుతుంది. దేవుడు అదృశ్యుడై మనమధ్యలో సంచరిస్తున్నాడు అని చెప్పాడు.

ఎక్కడ ఇద్దరు ముగ్గురు కూడి నా నామములో ప్రార్థిస్తారో వారి మధ్యకు నేను వచ్చేస్తాను అన్నాడు. నీవు చూడటము లేదు. నీకు కనిపించడము లేదు కాని ఏదో ఒక సంతోషము. ప్రార్థనకు మోకరించినప్పుడు భారమైన హృదయముతో కూర్చుంటావు. ప్రార్థన ముగించగానే నీ భారమంతా తీరి తేలికైపోయినట్లనిపిస్తుంది. ఆకులాగా తేలికగా అయిపోయినట్లుంటుంది. ఎందుకంటే అదృశ్యుడైన దేవుడు నీ ప్రార్థనలు ఆలకించి నీ భారమును తేలికగా చేస్తున్నాడు. విశ్వాసముద్వారా మన జీవితములో అదృశ్యుడైన దేవుని కార్యములను చూస్తున్నాము. వెలిచూపు వలన కాదు గాని విశ్వాసము ద్వారా ఆయన ఉనికిని తెలిసికుంటున్నాము. ఆయనలో చలిస్తున్నాము. ఆయనతో మాట్లాడుతున్నాము. దేవుడు మనతో మాట్లాడుతున్నాడు. మందిరములో కూర్చుని ఒంటరిగా కన్నీటితో మొఱ్ఱపెడుతుంటే దేవుని గూర్చి తెలియనివారు నిజముగా ఈమెకేదో పిచ్చి పట్టింది. ఈమె ఎవరితో మాట్లాడుతుంది, ఈమె కన్నీళ్లు ఎవరు చూస్తారని ఏడుస్తుంది అనుకుంటారు. మందిరములో ఎవరూ లేరని చూసేవాళ్లు అనుకుంటారు కాని వారికి తెలియదు. అదృశ్యుడైన దేవుడు వారిని చూస్తున్నాడని, వారు చేసే ప్రార్థనలు వింటున్నాడని గ్రహించరు.

కొందరు దేవుని నమ్మరు. దేవుడున్నాడా? ఉంటే ఎలా ఉన్నాడు ఎక్కడున్నాడు అని అడుగుతారు. ఒక యౌవనస్థుడు నాతో వాదిస్తున్నాడు దేవుడు లేడని. కాని నేను అతనికొరకు ప్రార్థన చేయాలని అడుగుతున్నాడు. నేను – దేవుడే లేడంటున్నావు మరి నేను ఎవరికి ప్రార్థన చేయాలి అన్నాను. దేవుడంటే నాకు నమ్మకము లేదు కాని మీరు నమ్ముతున్నారు గదా మీరు దేవుని పని చేస్తున్నారు గదా అందుకే ప్రార్థించండి అన్నాడు. ఆ యౌవనస్థునితో నీవు విద్యుచ్ఛక్తిని చూడగలవా? నీ కంటికి కనపడుతుందా? అని అడిగాను. కనిపించదు కాని ప్లగ్‌లో వేలుపెడితే షాక్ కొడుతుంది. అలాగే సమీపింపరాని తేజస్సులో ఉండే దేవుని నీవు చూడలేవు. నీ అనుభవముద్వారా తెలిసికోవాలి అని చెప్పాను. యెహోవా ఉత్తముడని రుచి చూచి తెలిసికోవాలి. ఆయన కార్యములు అనుభవించి దేవుని మహిమ తెలిసికోవాలి. ఆయన అదృశ్యుడై మనమధ్య సంచరిస్తున్నాడని చెప్పాను. ఎటుపోయినను సురక్షితత్వములేని లోకములో ఆయన నీతో ఉన్నాడు. నీ ముందర నడుస్తున్నాడు. నీ వెనుక ముందు ఆవరించి నిన్ను కాపాడుతున్నాడు. అదృశ్యదేవుడు మనలో ఉన్నాడు. మనతో ఉన్నాడు. అందుకే ఏమున్నా లేకున్నా విశ్వాసముతో ఆనందముతో ముందుకు సాగిపోతున్నాము.

## 287. రాజులకు రాజు – 1 తిమోతి 6:15

**"శ్రీమంతుడును అద్వితీయుడునగు సర్వాధిపతి యుక్తకాలముల యందు ఆ ప్రత్యక్షతను కనుపరచును. ఆ సర్వాధిపతి రాజులకు రాజును ప్రభువులకు ప్రభువునై యున్నాడు".** – 1 తిమోతి 6:15

పౌలు తన శిష్యుడు, ఆత్మీయ కుమారుడైన తిమోతిని హెచ్చరిస్తున్నాడు. తిమోతి నడువవలసిన మార్గమును ఉపదేశిస్తు దేవుడెలాంటివాడో దేవుని స్వభావములను గొప్పతనమును వివరిస్తున్నాడు. ధనాశ సమస్త కీడులకు మూలము. అది నిన్ను దేవునినుండి వేరు చేస్తుంది. నీవు ధనాన్ని అపేక్షిస్తే నీ సమాధానమును కోల్పోతావు. ధనాన్ని నమ్ముకుంటే పాడైపోతావు. సంతుష్టి సహితమైన దైవభక్తి గొప్ప లాభసాధనము. మనము ఈ లోకములోనికి ఏదీ తీసికొనిరాలేదు. పోయేటప్పుడు ఏమీ తీసికొనిపోలేము. కనుక దైవజనుడా, నీవు వీటిని విసర్జించు. నీతిని భక్తిని విశ్వాసమును ప్రేమను ఓర్పును సాత్వికమును సంపాదించుకొనుటకు ప్రయాసపడు. విశ్వాససంబంధమైన మంచి పోరాటము పోరాడి నిత్యజీవమును పొందమని ఉపదేశిస్తున్నాడు.

సంతుష్టి సహితమైన దైవభక్తి గొప్ప లాభసాధనమైయున్నది. మనమీలోకములోనికి ఏమియు తేలేదు, దీనిలోనుండి ఏమియు తీసికొనిపోలేము కాగా అన్నవస్త్రములు గలవారమైయుండి వాటితో తృప్తిపొందియుందము. ధనవంతులగుటకు ఆపేక్షించువారు శోధనలోను, ఉరిలోను, అవివేకయుక్తములును హానికరములునైన అనేక దురాశలలోను పడుదురు. అట్టివి మనుష్యులను నష్టములోను నాశనములోను ముంచివేయును. ఎందుకనగా ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము. కొందరు దానిని ఆశించి విశ్వాసమునుండి తొలగిపోయి నానాబాధలతో తమ్మును తామే పొడుచుకొనిరి.

**"దైవజనుడా, నీవైతే వీటిని విసర్జించి, నీతిని భక్తిని విశ్వాసమును ప్రేమను ఓర్పును సాత్వికమును సంపాదించుకొనుటకు ప్రయాసపడుము, విశ్వాససంబంధమైన మంచి పోరాటము పోరాడుము, నిత్యజీవమును చేపట్టుము."** – 1 తిమోతి 6:11-12

పౌలు భక్తుడు వ్రాసిన లేఖనములు ఎంతో అద్భుతముగా ఉంటాయి. ఎందుకంటే ఆయన పరిశుద్ధాత్మపూర్ణుడై వ్రాశాడు. కనుక ఈ లేఖన భాగములలో జీవముంటుంది.

ఏమేమి విసర్జించాలో, ఏమి చేపట్టాలో పౌలు – తిమోతికి ఉపదేశిస్తూ నీవు సేవించే దేవుడు ఎంత గొప్పవాడో వివరిస్తున్నాడు. నీవు మహోన్నతుడైన దేవుని సేవిస్తున్నావు. ఆయన సమస్తమునకు జీవాధారకుడు. రాజులకురాజు ప్రభువులకు ప్రభువు శ్రీమంతుడు సర్వాధిపతి సమీపింపరాని తేజస్సులో ఉండేవాడని దేవుని స్తుతిస్తున్నాడు. వ్యర్థమైనవాటిని అనుసరించక విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడైన యేసువైపు చూస్తూ మంచి పోరాటము పోరాడి నిత్యజీవమును చేపట్టమని బోధిస్తున్నాడు. దేవుడెంతటి శక్తిసామర్థ్యములు గలవాడో వివరించి ఆయనయందు ఉనికి కలిగి ఆయనతో సహవాసము కలిగియుండమని ఉపదేశించాడు.

మన ప్రభువు రాజులకురాజు. ఈ లోకరీతిగా గమనిస్తే రాజులు ఎంతో వైభవము, ఘనత, ఠీవి, ధనము, సైన్యబలము గొప్పతనము కలిగి యుంటారు. ఈ లోకరీతిగా ఉండే రాజులకు ఇంత వైభవముంటే మన ప్రభువు రాజులకు రాజు, సర్వలోకానికి అధిపతి పరలోకములో భూలోకములో సర్వాధికారము కలిగినవాడు. ఆయనకెంత ఘనత గొప్పతనము ఉంటుంది.

క్రిస్మస్ సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి క్రైస్తవ నాయకులను టీ పార్టీకి ఆహ్వానిస్తారు. నాకుకూడ ఆహ్వానము వస్తుంది. టీ పార్టీ అయిపోయినను ఇన్విటేషన్ కార్డ్ పడేయాలనిపించదు ఎందుకంటే అది రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గరనుండి వచ్చిందని. అప్పుడు ప్రభువు ఆత్మ నాకు బోధిస్తున్నాడు – రాష్ట్ర ముఖ్యమంత్రి అంటే ఒక రాష్ట్రానికి మాత్రమే అధిపతి. కాని నేను రాజులకు రాజును, ప్రభువులకు ప్రభువును, సర్వాధికారిని. భూలోకమంతటికి రాజును నా ఆహ్వానమును, పిలుపును ఎంత ఉన్నతమైనదిగా భావించాలో దాని బరువు ఎంతో తెలిసికోవాలి. ఆయన సమస్త ప్రజలకు సార్వత్రిక ఆహ్వానము అందించాడు. ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా మీరు నా యొద్దకు రండి నేను మీకు విశ్రాంతి కలుగజేస్తాను. ఈ ఆహ్వానమునకు నీవు విధేయుడవైతే చెప్పశక్యముగాని దేవుని ఆశీర్వాదములు పొందుతావు. నిన్ను మరణములో నుండి జీవములోనికి దాటిస్తాడు. ఈ రాజులకు రాజు చీకటిలోనుండి అంధకారములోనుండి నిన్ను ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి నడిపిస్తాడు. అసత్యమునుండి సత్యమార్గములోకి నడిపిస్తాడు.

ఈ లోకరీతిగా రాజులు సామాన్య మనుష్యులను లెక్కపెట్టరు. వారి హోదా, స్థానమునకు సరిపోయే మనుష్యులతోనే సహవాసము కలిగియుంటారు. రాజులకు రాజు ప్రభువులకు ప్రభువు, పశువులపాకలో జన్మించాడు. 33 1/2 సం॥లు శరీరధారిగా ఈ లోకములో ఒక సామాన్య మానవుడిలాగా నివసించాడు. చరిత్రలో గమనిస్తే ఏ రాజు తన ప్రజలను రక్షించడానికి ప్రాణము పెట్టినట్లు లేదు. రాజ్యముకొరకు అధికారముకొరకు ఎన్నో యుద్ధాలు చేస్తారు. యుద్ధములో ప్రాణాలు కోల్పోతారు. కాని ఈ రాజులకు రాజు తన ప్రజలను వారి పాపములనుండి రక్షించడానికి వారికొరకు ప్రాణము పెట్టాడు. భూదిగంత నివాసులారా, నావైపు చూచి రక్షణ పొందండి అంటూ ఆహ్వానము అందించాడు. ఎంత ప్రేమగల రాజు. తన ప్రజలమీద ఎంత ప్రేమ కనికరము దయగలిగిన రాజు. దప్పిగొనిన వారలారా నీళ్లయొద్దకు రమ్మంటున్నాడు. ఈ రాజులకు రాజు యుగసమాప్తి వరకు సదా కాలము నీకు తోడైయుంటాడు.

ఇలాంటి రాజు ఎక్కడైనా ఉంటాడా? ఈ రాజుకు గుండెనిండుగా మనపై ప్రేమ ఉంది. ఈ లోకరీతిగా రాజులు, అధికారుల సన్నిధిలోకి వెళ్లాలంటే ముందుగా అప్పాయింట్‌మెంట్ తీసికోవాలి. కాని రాజులకు రాజైన దేవుని సన్నిధి సమీపించాలంటే ఎప్పుడైనా వెళ్లవచ్చు ఏ సమయమైనా ఎంత సమయమైనా ఆయన సన్నిధిలో గడపవచ్చు. నిన్ను అడ్డగించే వారెవరూ ఉండరు. ఆయన సన్నిధిలో నీవు పెట్టే ప్రతి మొఱ్ఱ ఆయన వింటాడు. నీ బాధలు, కష్టాలు సమస్యలన్నిటిని తీర్చువాడు. నీ ప్రార్థనలన్నిటికీ జవాబిస్తాడు. ఆయనకు అసాధ్యమయినది ఏదీ లేదు. ఈ రాజులకు రాజు ఎలాంటి పాపినైనా ప్రేమిస్తాడు. ఎలాంటి చిక్కు సమస్యనైనా తీరుస్తాడు. ఎలాంటి ఆర్థిక ఇబ్బందులైనా, అనారోగ్య సమస్యల నుండైనా, నిన్ను గట్టెక్కిస్తాడు. ఆయన శక్తి సామర్థ్యములకు పరిమితి లేదు.

ఈ పరలోక ప్రశస్త రాజు ప్రేమతో పరలోకమునుండి భూలోకానికి అరుదెంచాడు. ఈ రాజులకు రాజైన యేసుప్రభువును అంగీకరించిన వారెవరూ చీకటిమాటలు మాట్లాడకూడదు. నేను దిక్కులేనివాడను, నాకే దిక్కులేదు, నేను అనాథను ఇటువంటి మాటలన్నీ చెత్తబుట్టలో పడేయాలి. ఆయన రాజులకు రాజు, సర్వాధికారి. రక్షింపబడిన మనము దేవుని పిల్లలమగుటకు దేవుడు అధికారమిచ్చాడు. అంటే మనము యువరాజులము, యువ రాణులము, రాజులకు రాజైన దేవుని పిల్లలముగా ఎంత ఠీవి, హుందాతనము కలిగియుండాలి. ఈ రాజులకు రాజు ఎల్లప్పుడు నీకు తోడైయుంటాడు. **రాజులకు రాజు** అను నామముతో దేవుని స్తుతించి ప్రార్థించాలి.

## యు.పి.ఎఫ్. కృతజ్ఞత కూడిక

జాయ్ చెరియన్ అమ్మగారి జన్మదిన సందర్భముగా 23, జనవరి 2019న ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన కృతజ్ఞత కూడిక ఉ॥ 10 గం॥ల నుండి మ॥ 2 గం॥ల వరకు ఎంతో జయకరముగా జరిగింది.

ప్రార్థనతో ఆరంభించి పాటలు పాడి దేవుని ఆరాధించారు. ఈ కార్యక్రమానికి రెవ. డా. జి. సామ్యేల్, రెవ. జయవంత్ శామ్యూల్, రెవ. ఎన్. జయపాల్, రెవ. టి.ఎమ్. కుమార్, సిస్టర్ అంశుమతి మేరీ, బ్రదర్ రాజ్ ప్రకాష్ పాల్, బ్రదర్ ఇనోష్, సిస్టర్ ఉషాపాల్ (ఆరాధన టి.వి.), తెలంగాణ క్రిస్టియన్ మైనారిటి ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారులు, అమలాపురం పాస్టర్లు, గ్లోబల్ పాస్టర్లు, గ్రేస్ పాస్టర్స్ ఫెలోషిప్ మొదలగు సేవకులు పాల్గొని అమ్మగారికి శుభములు తెలియజేసి పుష్పగుచ్ఛములు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

రెవ. ఎన్. జయపాల్ గారు ప్రార్థించి, అమ్మగారు వ్రాసిన **"విశ్వాసురాలైన తల్లి ఒప్పుకోలు"** అనే చిన్న పుస్తకాన్ని ఆవిష్కరించారు. యు.పి.ఎఫ్. పాస్టర్లు రెవ.ఎన్. జయపాల్ గారిని శాలువాతో సత్కరించారు. కూడిక అనంతరం ప్రేమ విందు ఏర్పాటు చేశారు.

ఈ కూడిక జయకరంగా జరుగుటకు కృప చూపిన దేవాది దేవునికి సమస్త ఘనత మహిమ చెల్లిస్తున్నాము.

# దేవుని వెయ్యి వాగ్దానములు

గత సంచిక తరువాయి...

## 120. మీ హృదయమును కలవరపడనియ్యకుడి.

– యోహాను 14:1

మీ హృదయములను కలవరపడనీయకుడని యేసు ప్రభువు స్వయంగా శిష్యులతో అంటాడు. ప్రభువు సిలువకు అప్పగించబడక ముందు వారిని సిద్ధపరుస్తున్నాడు. ధైర్యపరుస్తున్నాడు. యేసుప్రభువు పరమునకు వెళ్లిపోతే మా పరిస్థితి ఏమిటని శిష్యులు కలవరపడుతున్నప్పుడు వారినుద్దేశించి మీ హృదయములను కలవరపడనియ్యకుడని అంటాడు. ఆదరణకర్త అయిన పరిశుద్ధాత్మను మీయొద్దకు పంపిస్తానని ధైర్యపరుస్తున్నాడు.

**"మీ హృదయమును కలవరపడనియ్యకుడి; దేవునియందు విశ్వాసముంచుచున్నారు. నాయందును విశ్వాసముంచుడి. నా తండ్రి యింట అనేక నివాసములు కలవు, లేనియెడల మీతో చెప్పుదును; మీకు స్థలము సిద్ధపరచ వెళ్లుచున్నాను."** – యోహాను 14:1,2

**"మీయొద్ద ఎల్లప్పుడు నుండుటకై ఆయన వేరొక ఆదరణకర్తను, అనగా సత్యస్వరూపియగు ఆత్మను మీకనుగ్రహించును."** – యోహాను 14:16

మీ హృదయమును కలవరపడనీయకుడి, నేను ఈ లోకమునుండి వెళ్లిపోయినను ఎల్లప్పుడు మీయొద్ద నుండుటకు ఆదరణకర్తను అనగా సత్యస్వరూపియగు ఆత్మను మీకనుగ్రహిస్తాను అని శిష్యులతో మాట్లాడుతున్నాడు.

విశ్వాసులమైనప్పటికి సమస్యలు రాగానే కలవరపడుతుంటాము. భయాందోళనలకు లోనవుతాము. కాని మీ హృదయమును కలవరపడనీయకుడని దేవుని వాగ్దానముంది. వాక్యము ధ్యానిస్తున్న నీవు దేనికొరకు కలవరపడుతున్నావు? భవిష్యత్తు ఏమవుతుందోనని కలవరమా? ఇల్లు కట్టుకోవాలి డబ్బులెక్కడినుండి వస్తాయనే కలవరమా, ఎదిగిన బిడ్డల వివాహము ఏలాగు జరుగుతుందనే కలవరమా? ఆరోగ్యము విడిచి పోతుందాయనే కలవరమా? నీ కలవరములన్నీ చెత్తబుట్టలో వేసేయ్. ఇల్లంతా శుభ్రముగా ఊడ్చిన తరువాత చెత్తంతా ఇంట్లో పెట్టుకుంటామా? ఫరవాలేదు కొద్దిగా ఉంటే ఏమవుతుందని అనుకుంటామా? నీ గుండెనిండుగా దేవుని వాక్యముతో దేవుని వాగ్దానములతో నింపుకోవాలి. కలవరము అనే చెత్తతో కాదు. నీ హృదయములోనున్న చింతను కలవరమును తొలగించుకోవాలి. నీ దేహము చెరువుదానిని నీ యొద్ద నుండి తొలగించుకోవాలి. నీ చింత కలవరము ప్రార్థనద్వారా ప్రభువుకు తెలియజేయాలి. ఆయనే నీకు సహాయం చేస్తాడు. ఆయన మిమ్మునుగూర్చి చింతిస్తున్నాడు కనుక మీ చింత యావత్తు ఆయనమీద వేయాలి. ఎవని మనస్సు దేవునిమీద ఆనుకొని యుంటుందో వాని హృదయములో పూర్ణశాంతి ఉంటుంది. చుట్టూ ఎన్ని అలజడులు, కలవరములు భయాందోళనలున్నా అతడు యెహోవాను ఆశ్రయించి స్థిరముగా ఉంటాడు.

కొందరు విశ్వాసులు ప్రతి చిన్న సమస్యకు ఆందోళన చెందుతూ కలవరపడుతుంటారు. గొప్ప దేవుడంటారు. ప్రార్థన చేస్తుంటారు కాని కలవరపడుతుంటారు. అంటే వారి విశ్వాసము స్థిరముగా లేదని అర్థము. అంతా చక్కగా జరిగిపోతున్నప్పుడు దేవుడు గొప్పవాడు అంటారు. సమస్యలు రాగానే కలవరపడుతుంటారు. యు.పి.ఎఫ్. సంఘములోని బిడ్డలకు దేవుని నామములు దేవుని వాగ్దానములు బోధించడముద్వారా దేవుడెంత శక్తిమంతుడో ఆయన నీకొరకు ఎన్నెన్ని కార్యములు చేయగలడో వివరించాను. కాబట్టి మీరు మీ హృదయమును, కలవరపడనీయకూడదు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు ప్రార్థనచేయాలి. దేవుని నామములతో స్తుతించి వాగ్దానములు ఎత్తిపట్టి ప్రార్థించి నీ భారము కలవరము ఆయనకు అప్పగించాలి. ఆయన నీ ప్రార్థనలన్నీ సఫలపరచి నీకు సహాయము చేస్తాడు. నీ సమస్యలనుండి విడిపిస్తాడు. విశ్వాసులు దేనినిగూర్చి చింతించకూడదు. విశ్వాసి ఎల్లప్పుడు ప్రభువునందు ఆనందించాలి. **"ఎల్లప్పుడును ప్రభువునందు ఆనందించుడి, మరల చెప్పుదును ఆనందించుడి. మీ సహనమును సకల జనులకు తెలియబడనియ్యుడి. ప్రభువు సమీపముగా ఉన్నాడు. దేనినిగూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తువలన మీ హృదయములకును మీ తలంపులకును కావలియుండును."** – ఫిలిప్పీ 4:4-7

మీ హృదయమును కలవరపడనీయకుడని దేవుని వాగ్దానము. వాక్యము ధ్యానిస్తున్న మీరు ఏ విషయముకొరకు కలవరపడుతున్నారు? మీ కలవరము మీ భారము మీ చింత యావత్తు ఆయనమీద వేయండి. ఆయనే మనలను ఆదుకుంటాడు. నీ హృదయము పరిశుద్ధాత్మకు నిలయము. నీ హృదయము నిండుగా దేవుని వాక్యముండాలి. దేవుని వాక్యము నీ హృదయములో ఉంటే నీ అడుగులు జారవు, తూలి తొట్రిల్లవు. విశ్వాసమునకుకర్తయు దానిని కొనసాగించెడివాడైన యేసువైపు చూచుచు ఓపికతో పరుగెత్తాలి. సులువుగా చిక్కుల పెట్టు ప్రతిపాపమును విడిచిపెట్టి పవిత్ర జీవితము జీవిస్తూ ప్రార్థనా విశ్వాసముతో ముందుకు సాగిపోవాలి. దేవునితోడు సహాయము మనకు ఎప్పుడూ ఉంటుంది. నీవు నమ్మినయెడల దేవుని మహిమను చూస్తావు. మన విశ్వాసముద్వారా దేవుని ఘనపరచాలి.

❀

**దెబోరా స్వరం చందాదారులకు గమనిక**

**దెబోరా స్వరం ద్విమాస పత్రిక చందా వివరములు**

**పత్రిక చందా సంవత్సరానికి రూ॥ 100/- మాత్రమే**

మీ చందాను నవీకరించారా? (రెన్యువెల్ చేశారా?)

ఈ పత్రికను గురించి మీ బంధువులకు, తెలిసినవారికి పరిచయము చేయండి. వారి పూర్తి అడ్రస్ మాకు పంపించగలరు.

మీరు పంపవలసిన మా చిరునామా :

**జాయ్ చెరియన్**

**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (యు.పి.ఎఫ్)**

1-9-52/ఇ/3, రాంనగర్, హైదరాబాద్ -500 020.

ఫోన్ : 040-27624030 / 31, 29704032

# దేవుని వెయ్యి ఆదేశములు

## 120. "మనము ఆత్మననుసరించి జీవించువారమైతిమా ఆత్మను అనుసరించి క్రమముగా నడుచుకొందము." – గలతీ. 5:25

మనము ఆత్మానుసారముగా నడుచుకునేవారము గనుక శరీరేచ్ఛను నెరవేర్చలేము. మనలో దేవుని ఆత్మ నివసిసున్నాడు. మనము దేవునియొక్క బీజము కలిగినవారము. కావున పాపము చేయలేము. మనము దేవుని ఆత్మతో నింపబడినవారము కాబట్టి ఎల్లప్పుడు ఆత్మను అనుసరించాలి. శరీరము దాని ఇచ్ఛలను నెరవేర్చడానికి మనకు కొన్ని ఆదేశములనిస్తుంది. మనము ఆత్మలో జన్మించాము కాబట్టి శరీరేచ్ఛలను నిర్వర్తించక ఆత్మననుసరించి నడుచుకోవాలి. మనలో ఉన్న దేవుని ఆత్మ మనలను క్రమపద్ధతిలో నడిపిస్తుంది. ఒకవేళ ఆ ఆత్మ నీలో లేకుంటే నీవు విచ్చలవిడిగా జీవిస్తావు. నీ బ్రతుకు కుట్టులేని పుస్తకమువలె ఉంటుంది. నీలో క్రమముండదు. అక్రమమును ప్రతి నీచకార్యమును చేస్తావు. ఆత్మచేత నడిపించబడకుంటే శరీరకార్యములు స్పష్టమైపోతాయి. **"శరీరకార్యములు స్పష్టమైయున్నవి; అవేవనగా, జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, భేదములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితోకూడిన ఆటపాటలు మొదలైనవి. వీటినిగూర్చి నేను మునుపు చెప్పినప్రకారము ఇట్టి వాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను."** – గలతీ 5:19-21. మనలో ఆత్మ, శరీరము ఒకదానికొకటి విరుద్ధంగా ఉన్నాయి. గనుక శరీరము యిచ్ఛయించేది ఆత్మ నెరవేర్చడము లేదు. ఆత్మ యిచ్ఛయించేది కొన్నిసార్లు శరీరము నెరవేర్చడము లేదు. మనలో జరిగే నిరంతర పోరాటంలో శరీరం ఆత్మతో, ఆత్మ శరీరంతో ఎల్లవేళలా పోరాడుతూనే ఉంటాయి. ఆత్మ నీ శరీర ఇచ్ఛలను సిలువకు కొట్టి శరీరంపై జయం పొందాలంటే నీవు ఆత్మను ఎక్కువగా పోషించాలి. ఆత్మ బలముగా ఉన్నప్పుడు శరీరేచ్ఛలు అణగిపోతాయి. ఉదాహరణకు ఒక తెల్లకుక్క, ఒక నల్ల కుక్క ఉన్నాయి. తెల్లకుక్కకు బలమైన ఆహారం ఇస్తే అది చాలా బలముగా తయారౌతుంది. నల్లకుక్కకు ఆహారమివ్వకుంటే అది బలహీనమైపోతుంది. అప్పుడు ఆ రెండిటి మధ్య పోటీపెడితే తెల్లకుక్క నల్లకుక్కపై పోరాటము జరిపి దాన్ని జయిస్తుంది. దీనినిబట్టి నీవు దేన్ని పోషిస్తావో దానికి జయముంటుందని తెలిసికోవాలి.

దేవుని వాక్యముచేత నీ హృదయాన్ని నింపుకొని దేవుని ఆజ్ఞలను పాటిస్తూ, దైవభయం కలిగి, పరిశుద్ధాత్మతో నింపబడి, ఎల్లప్పుడు దేవునితో సహవాసము కలిగి ఉంటే శరీరముపై ఆత్మకు జయము కలుగుతుంది. శరీరాన్నే పోషిస్తూ ఉదయం లేచి ప్రార్థించక, దేవుని వాక్యాన్ని పఠించక, నీ జీవితంలో దేవుని ఆదేశాలను అనుసరించకుండ క్రమం లోపించి దేవునికి విరుద్ధంగా ఉంటే నీ శరీరానికి ఆత్మమీద పెత్తనం ఉంటుంది. శరీరము బలమై దాని ఇచ్ఛలను నెరవేర్చుకొన్నప్పుడు ఆత్మ బలహీనమై అణిగిపోతుంది. కావున మీరు ఆత్మపూర్ణులై ఉండాలి. **"ఆత్మానుసారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు. మీరు ఆత్మచేత నడిపింపబడినయెడల ధర్మశాస్త్రమునకు లోనైనవారు కారు."** – గలతీ. 5:16,18. నీ జీవితంలో చక్కని ఆత్మీయక్రమము ఉండాలంటే నీవు పరిశుద్ధాత్మతో నింపబడి ఆత్మానుసారంగా జీవించాలి. **"క్రీస్తుయేసు సంబంధులు శరీరమును దాని యిచ్ఛలతోను దురాశలతోను సిలువవేసి యున్నారు."**– గలతీ. 5:24. ఆత్మననుసరించి క్రమంగా నడుచుకోవాలి. నీ జీవితంలో క్రమమును చూచినప్పుడు 'వీరు ఆత్మచే నడిపింపబడినవారు' అని ఇతరులకు తెలిసిపోవాలి. క్రమంలేనివారిగా ఉండొద్దు. ఎటుపడితే అటు అని, కొంత సమయం సినిమాహాలులో, కొంత సమయం దేవుని పాటలు పాడుతాననే క్రమంలేని జీవితం వదిలిపెట్టాలి. క్రమపద్ధతిలో ఆత్మనియమంద్వారా నడుచుకోవాలి. నీ జీవితం ఆత్మ ఆధీనంలో ఉండాలి. ఆత్మనియమంద్వారా నీవు ముందుకు సాగాలి.

**ఆత్మనియమంద్వారా నడిచిన కొందరు భక్తులు:**

**1. యోసేపు:** యోసేపు శరీరనియమంద్వారా సాగిపోతే తప్పక పోతీఫరు భార్యకు లొంగిపోయేవాడు. పాపము చేసి పతనమైపోయేవాడు. ఆత్మనియమంద్వారా నడిచినందున జారత్వాన్ని అణగద్రొక్కి ఐగుప్తు దేశానికి అధిపతి అయ్యాడు.

**2. నోవహు:** నోవహు ఆత్మలో నడిపింపబడ్డాడు కాబట్టి తన కుటుంబమంతటికి ఓడలో సంరక్షణ దొరికింది. అతను దేవుని కృపను పొందినందున అతని కుటుంబము పతనము కాకుండా కాపాడబడింది. అతని భార్య, ముగ్గురు కుమారులు, ముగ్గురు కోడళ్ళు రక్షణ అనే ఓడలోకి వచ్చారు. జలప్రళయంనుండి తప్పించబడ్డారు.

**3. అబ్రాహాము:** అబ్రాహాము ఆత్మచేత నడిపింపబడినవాడు. అతని జీవితంలో మంచి క్రమము ఉంది. దేవుడు చెప్పిన ప్రతిమాటను తూ చ తప్పకుండ పాటించాడు. దేవుడు తన ఏకైక కుమారుని అర్పించమన్నప్పుడు ఏమాత్రం వెనుకాడలేదు. దేవునికి సంపూర్ణంగా విధేయుడయ్యాడు. ఆత్మననుసరించనిచో వృద్ధాప్యంలో కనిన తన కుమారుని బలి ఇచ్చుటకు ముందుకు రాలేదు. ఆత్మనియంత్రణలో ఉన్నందున దేవుని మాటకు లోబడ్డాడు.

**4. మోషే:** మోషే దేవుని ఆత్మను అనుసరించినందున రాణి కుమారునిగా ఉండి ఐగుప్తుభోగములు అనుభవించుటకంటే దేవుని ప్రజలతో శ్రమపడటం ఉత్తమం అని అనుకొని ఆత్మకు లొంగిపోయాడు.

**5. యోబు:** యోబు శరీరమంతా క్షీణించినా నిరీక్షణతో కనిపెడుతున్నాడు. యోబు ఏనాడు దేవుడు అన్యాయము చేసెనని చెప్పలేదు. యోబుకు ఎన్ని శ్రమలు వచ్చినా దేవుని నిందించలేదు. అతనికి ఉన్నవన్నీ పోగొట్టుకున్నాడు. కాని అతను ఆత్మ నియంత్రణలో ఉన్నందున దేవునిలో ఏ అసత్యము లేదు అని చెబుతున్నాడు.

**6. స్తెఫను:** స్తెఫను దైవకార్యముకొరకు రాళ్లతో కొట్టబడికూడా ఆత్మతో నింపబడి శత్రువులకొరకు ప్రార్థిస్తున్నాడు. అతను ఆత్మ నియంత్రణలో ఉన్నాడు.

నీవు ఆత్మనియమంద్వారా నడిచినప్పుడు నీకు హెచ్చుకలుగుతుంది. ఆత్మ నిన్ను తన ఆధిపత్యంలోకి తీసికుంటే నీవు ఏ పాపమును చేయలేవు. శరీరం అబద్ధం చెప్పమని, ఆత్మ సత్యము పలకమని నీకు చెప్పినప్పుడు

నీవు అబద్ధం చెబితే శరీర నియంత్రణలోకి వచ్చేస్తావు. అబద్ధాన్ని అణగద్రొక్కి సత్యం చెబితే నీవు ఆత్మ నియంత్రణలోకి వచ్చేస్తావు. ఒక పాస్టరు నా దగ్గరికి వచ్చి అమ్మా, నేను ప్రతిరోజు ఉదయం 4 గంటలకు లేచి ప్రార్థించుకోవాలనుకుంటున్నాను. కాని ప్రతిరోజు ఓడిపోతున్నాను. నేను ఎన్నో గ్రామాలకు వెళ్లి సేవచేసి అలసిపోయి రాత్రి ఆలస్యంగా ఇంటికి వస్తాను. అందువలన ఉదయం లేవలేకపోతున్నాను. ఎన్నో సంవత్సరాల నుండి అనుకుంటున్నాను కాని వీలుపడటం లేదు అని చెప్పాడు. అతను శరీర నియంత్రణలో ఉన్నాడు కాబట్టి శరీరమే గెలుస్తుంది. నీవెంత పనిచేసినా ఆయన మాట విని ప్రార్థించినప్పుడే ఆశీర్వాదాలుంటాయి. ఉదయం లేచి ఆత్మస్వాధీనంలో పరిశుద్ధాత్మ సహవాసంలో ఉన్నప్పుడే నీవు బలమైన సేవకునిగా ఉంటావు అని చెప్పాను. దశమభాగమిస్తే దేవుడు ఆకాశపువాకిండ్లు విప్పి దీవెనలు కుమ్మరిస్తాడని వాక్యము చెబుతుంది. నీవు శరీరము చెప్పిన మాట విని దశమభాగం ఇవ్వకుంటే చిల్లుబడిన సంచిలో వేసినట్లు ఏదీ నీ ఇంటికి రాదు. ఆలాగు ఆశీర్వాదాలను నష్టపోతావు. సాతానెప్పుడూ శరీరకార్యాలకు ప్రేరేపిస్తాడు. సాతానును ఎలా గెలవాలో వాక్యము అనేక రీతులుగా సెలవిస్తుంది. సర్వాంగకవచము ధరించి సాతానును ఎదిరించాలని, అపవాదికి చోటివ్వవద్దని తెలిసికోవాలి. మెలుకువ కలిగి ప్రార్థించాలి.

ఆత్మనియమంలో నడుస్తు ఆత్మీయ జీవితంలో మంచి క్రమం కలిగి యుండాలి. యుద్ధం గెలవాలంటే క్రమం ముఖ్యము. సంఘం, గృహం నడవాలంటే క్రమం కావాలి. ఇల్లు నిర్మించే మేస్త్రీని గమనిస్తే ఇటుకమీద ఇటుక పెట్టి మధ్యలో సిమెంట్ వేస్తూ తాపీతో సరిచేస్తున్నప్పుడు ఏదైనా ఇటుక కొద్దిగా బయటకు వస్తే వెంటనే తాపీ త్రిప్పి టక్కున కొట్టి వరుసలో ఉంచుతాడు. మట్టపుగుండు పెట్టి మూలలన్నీ సరిగ్గా ఉన్నాయా? లేదా? అని చూసుకుంటాడు. అలాగు మనం ఒక ఇంటివలె కట్టబడాలి. నీ ఆత్మీయజీవితంలో దేవునికి అయిష్టమైనవన్నీ తొలగించుకొని క్రమపద్ధతిలో జీవించాలి. కొందరికి కొన్ని శరీరకార్యాలు తొలగించుకోవడం కష్టంగా ఉంటుంది. కాని దేవుని ప్రార్థించినప్పుడు దేవుడు తప్పక సహాయం చేస్తాడు. నీకు వాటిని నియంత్రించే శక్తినిస్తాడు. నీవు దేవుని వాక్యముతో సమృద్ధిగా నింపబడితే సాతానుడు నీమీద అధికారం కోల్పోతాడు. అప్పుడు దేవుడు నీకు సంపూర్ణమైన జయం అనుగ్రహిస్తాడు. కావున మంచి ఆత్మీయ క్రమం కలిగి ఉండాలి.

## 121. “ఒకరినొకరము వివాదమునకు రేపకయు, ఒకరియందొకరము అసూయపడకయు వృథాగా అతిశయపడకయు ఉందము.” – గలతీ 5:26

ఈ ఆదేశములో మూడు పాపములున్నాయి. అవి 1. వివాదము. 2. అసూయ 3. అతిశయము. కోపము, రోషముతో కలహాలు, వివాదాలు వస్తాయి. ఇవి శరీరకార్యాలు. వీటిని జయించి పూర్ణాత్మతో నింపబడాలి. ప్రేమ దోషములన్నిటిని కప్పుతుంది. తోటి విశ్వాసిమీద నీకు అసూయ ఉంటే అది ఆత్మకార్యమును అడ్డుకుంటుంది. ఒక సహోదరి లేచి సంఘముయెదుట చక్కగా పాటపాడితే ‘ఆ, పాడిందే’ అనేది అసూయ. వెంటనే నీవు దాన్ని అణచివేయాలి. బాగా పాడావు దేవుడు నిన్ను దీవించాలి అని వారిని ప్రోత్సహించాలి. ఎవరైనా దేవుని వాక్యము చక్కగా చెబితే వారిపై అసూయ పడవద్దు. కలహంతో ఉండినవారు నీ వద్దకు వచ్చినప్పుడు నీవు ఆత్మదేవుని సహాయంతో ఆ కలహాన్ని అణచివేయాలి. **“సమాధాన పరచువారు ధన్యులు; వారు దేవుని కుమారులనబడుదురు.”** – మత్తయి 5:9. ఇద్దరు కలహించుకుంటున్నప్పుడు నీవు వెళ్లి నిప్పుకు ఆజ్యము పోసినట్టు ఇంకా ఎక్కువ మండించడం చెయ్యొద్దు. అది శరీరకార్యం, ఆత్మతో నడిపించబడే రీతిగా వారికి సమాధానం కలిగేటట్లు వారిని శాంతపరచాలి. అసూయ, ద్వేషం, వివాదం, వృథాగా అతిశయపడడంకూడ శరీరకార్యాలే. ఒకరినొకరు వివాదమునకు రేపవద్దు. ఆత్మతో నింపబడినవారు గృహంలో ఉంటే పెద్ద కలహమైనా సమసిపోతుంది. శరీరకార్యాలు చేసేవారున్నచోట చిన్న కార్యమైనా చాలా పెద్దదైపోతుంది. దాన్ని ఎలా అదుపుచేయాలో వారికి తెలియదు. అందుకే మీరు పరిశుద్ధాత్మ పూర్ణులై ఉండాలి. భర్త నిన్నొక మాట అంటే వివాదమును రేపక ఆత్మచేత దాన్ని అణచివేయాలి. ఇల్లాలే రోషంతో తిరగబడితే ఎదిగిన పిల్లలుకూడ పెద్ద యుద్ధానికి, కలహానికి దిగుతారు. కొన్నిసార్లు హత్యలు, ఆత్మహత్యలు జరుగుతాయి. ఇవన్నీ శరీరకార్యాలు. నీలో నివసించే క్రీస్తు ఆత్మద్వారా ఈ కార్యాలను జయించాలి. ఎన్ని మాటలన్నా చలించకుండ యేసు ప్రభువును తలంచుకోవాలి. ఆయన బాధింపబడినను నోరు తెరువలేదు. ఇతరులు నిన్ను బాధిస్తున్నప్పుడు యేసయ్య పడిన బాధలముందు ఇది ఎంతమాత్రమును ఎన్నదగినది కాదని అనుకోవాలి. ఆయన విశ్వాసమునకు కర్త, దానిని కొనసాగించువాడు. నీవు కలహాన్ని రేపక అణచివేసినప్పుడు నీమీదికి దేవుని సమాధానము వస్తుంది. పరిశుద్ధాత్మకు చిహ్నం పావురము. కలహాన్ని అణచినప్పుడు రెక్కలు కట్టుకొని నీ వద్దకు ఎగిరివస్తుంది. కలహించుకుంటే నిన్ను విడిచి వెళ్లిపోతుంది. కావున పరిశుద్ధాత్మను దుఃఖపరిస్తే ఆ ఇల్లు చవిటిపర్రగా సాతానుకు నివాసంగా అవుతుంది. కావున వివాదం, అసూయ, అతిశయమనే సాతాను కార్యములకు తావియ్యవద్దు.


## తల్లి – సాతానుతో పోరాటం

జాయ్ చెరియన్ అమ్మ గారు ప్రతి సోమవారము జరిగే తల్లుల సహవాసములో **“తల్లి - సాతానుతో పోరాటం”** అనే నూతన శీర్షికను బోధిస్తున్నారు. ప్రతి తల్లి పాల్గొని తన పిల్లలను, కుటుంబాన్ని సాతానునుండి కాపాడుకోవాలని మా ప్రార్థన.

**సమయం :** ప్రతి సోమవారము సా॥ 6 గం॥ల నుండి రాత్రి 8:30 ని॥ల వరకు

**స్థలము :** యు.పి.ఎఫ్. రాంనగర్ విలాసములో

**అందరికీ ఆహ్వానము**

"సిలువనుగూర్చిన వార్త, నశించుచున్న వారికి వెఱ్ఱితనము గాని రక్షింపబడుచున్న మనకు దేవుని శక్తి." – 1 కొరింథీ. 1:18

ప్రార్థించండి! పాల్గొనండి!!

# యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)

1-9-52/E/3, రాంనగర్ ఈ-సేవ బస్ స్టాప్‌కు ఎదురుగా
ఉన్న గౌతమ్ హైస్కూల్ వీధి, మూడవ కుడి మలుపు,
రాంనగర్, హైదరాబాద్-500 020.
: 040-27624030 / 31, 29704032







40 రోజులు

# సిలువ ధ్యానములు

**తేదీలు : 2019 మార్చి 11 నుండి ఏప్రిల్ 19 వరకు**

**సమయము : ప్రతి రోజు ఉ॥ 4 గం॥ల నుండి ఉ॥ 7 గం॥ల వరకు**

**స్థలము : సెంటినరి బాప్టిస్టు చర్చ్, క్లాక్ టవర్ దగ్గర, సికింద్రాబాద్ - 03.**

**విలువైన సిలువ వర్తమానములను అభిషిక్తుల ద్వారా వినండి! ఆత్మీయ ఆశీర్వాదములను పొందండి!!**

**మీ అవసరతల నిమిత్తము ప్రత్యేక ప్రార్థనలు చేయబడును.**

యు.పి.ఎఫ్. రాంనగర్ చర్చి నుండి
సెంటినరి బాప్టిస్ట్ చర్చి వరకు
బస్సు సౌకర్యము కలదు.

ప్రభు సేవలో
**- జాయ్ చెరియన్**
ఫౌండర్ ప్రెసిడెంట్ (UPF)

## అందరికీ ఆహ్వానము

"యెహోవా, ఉదయమున నా కంఠస్వరము నీకు వినబడును ఉదయమున నా ప్రార్థన నీ సన్నిధిని సిద్ధముచేసి కాచియుందును."
– కీర్తనలు 5:3

# దేవుడు చేసిన అద్భుతకార్యములు

**1. గ్రేస్ కమల, ముషీరాబాద్:** దేవుడు నా జీవితములో ఎన్నో గొప్ప కార్యములు చేశాడు. నాకు ముగ్గురు పిల్లలు. పెద్ద కుమారునికి వివాహమై 5 సంవత్సరాలు అవుతుంది. కాని కోడలు గర్భము తెరువబడలేదు. ఆమె గర్భముకొరకు అమ్మగారు ఎన్నో సార్లు ప్రార్థించారు. అమ్మగారు, సంఘము చేసిన ప్రార్థనలు దేవుడు ఆలకించి గొప్పకార్యము జరిగించాడు. కోడలి గర్భము తెరువబడింది. 04.12.2018న దేవుడు పరిపూర్ణమైన బహుమానంగా బాబును అనుగ్రహించాడు. యు.పి.ఎఫ్.లో అనేకులు బిడ్డలు లేనివారు బిడ్డలు కలిగారని సాక్ష్యము చెప్పినప్పుడు నేను కూడా నా కుమారునికి బిడ్డ నివ్వు. నేనూ సాక్ష్యము చెబుతాను అని ప్రార్థించుకొనేదానిని. ప్రార్థన ఆలకించిన దేవుడు మా కుటుంబములో గొప్పకార్యము జరిగించాడు. నేను 11 సంవత్సరాలుగా యు.పి.ఎఫ్.కి వస్తూ అనేకరీతులుగా ఆశీర్వదింపబడ్డాను. నీ జనుల మధ్యలో నీ నామము గొప్ప చేస్తానని మ్రొక్కుకొన్నాను. దేవుడు అలాగే సంఘంలో నన్ను సాక్షిగా నిలబెట్టినందుకు దేవుని నామమునకే మహిమ కలుగునుగాక. ప్రార్థించిన అమ్మగారికి వందనములు.

**2. సంపూర్ణ, రాంనగర్:** నేను, నా భర్త, కుమార్తె 2005లో రక్షింపబడి అప్పటినుండి యు.పి.ఎఫ్. కి వస్తున్నాము. నేను, నాభర్త ప్రార్థనవీరులుగా, మా కుమార్తె గ్రేస్ అమ్మగారి దగ్గర వాలంటీర్‌గా ఉండేది. అమ్మగారు మా కుమార్తె వివాహముకొరకు ఉపవసించి ప్రార్థించారు. దేవుడు చక్కని వివాహము జరిగించాడు. సంవత్సరము తరువాత దేవుడు గర్భము తెరచాడు. అమ్మగారు, సంఘము ఆమెకు సంతానంకొరకు ప్రార్థించారు. నవమాసములుకూడా అమ్మగారు, సంఘము ప్రార్థించారు. అమ్మగారైతే మెసేజ్ పంపించడం, ప్రార్థించడం, బాగోగులు కనుక్కోవడం చేశారు. ప్రేమగల తల్లినిబట్టి దేవునికి స్తోత్రం. మేము క్షేమంగా ఉన్నాము. పెంటకుప్పల మీదనుండి దేవుడు మమ్ములను లేవనెత్తాడంటే అమ్మగారి ప్రేమ, ప్రార్థన, సంఘ ప్రార్థన. ప్రార్థనలవలననే దేవుడు మమ్మును ఈరీతిగా నిలబెట్టాడు. అమ్మగారు మా కుమార్తె డెలివరీకి వెళ్ళే ముందురోజు ప్రార్థించి ఆహారము పెట్టారు. అదేదినం అర్థరాత్రి తర్వాత ఆమెకు నొప్పులు ఆరంభమైనవి. అమ్మగారికి, సంఘానికి ఫోన్ చేసి ప్రార్థించుకొన్నాము. 24.12.2018, ఉదయం 3 గంటలకు చిన్న సర్జరీ ద్వారా డెలివరీ అయ్యింది. దేవుడు చక్కని మగశిశువును అనుగ్రహించాడు. సిజేరియన్ అయినప్పటికీ తల్లిబిడ్డలు క్షేమంగా ఉన్నారు. బాబు ఆరోగ్యంగా ఉన్నాడు. ఉండవలసిన బరువు ఉన్నాడు. ఇది కేవలం అమ్మగారు, సంఘము ప్రార్థనద్వారానే జరిగింది. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి, సంఘానికి వందనములు.

**3. గోపమ్మ, రాంనగర్:** నేను మా చెల్లి వివాహంకొరకు ప్రార్థిస్తున్నాను. అంతకుముందు అమ్మగారు నా భర్త కాలు ఆపరేషన్ అప్పుడు నాకు డబ్బులు చేతిలో పెట్టి ప్రార్థించి నేనిచ్చే డబ్బులు తీసికో అప్పుడు నీవు ఎవరిని అడగవు డబ్బులు నీ దగ్గరికి వస్తాయి అని చెప్పారు. 2017వ సంవత్సరం డిసెంబర్ మాసంలో దుఃఖంతో అమ్మగారి దగ్గరికి ఏడుస్తూ వచ్చాము. అమ్మగారు మమ్మును ఓదార్చి, ధైర్యపరచి వాక్యంచేత మమ్మును బలపరచారు. ఆరోజు వాక్యంద్వారా దేవుడు నాతో మాట్లాడాడు. దయాప్రాప్తురాలా నీకు శుభము కలుగునుగాక అనే రీతిగా నా చెల్లిని ఆశీర్వాదకరంగా మార్చు అని ప్రార్థించాను. దేవుడు అద్భుతంగా యు.పి.ఎఫ్. 21 రోజుల ప్రార్థన అయిపోయాక ఒక సంబంధం వచ్చి ఒక చెల్లె వివాహం 14.03.2018న జరిగించాడు. అప్పటినుండి ఇంకో చెల్లెలి వివాహంకొరకు ప్రార్థిస్తున్నాను. దేవుడు ఆశ్చర్యకరంగా 1 అక్టోబరు 2018 నుండి 9 నవంబర్ 2018 వరకు యు.పి.ఎఫ్. 40 రోజుల ప్రార్థనలు పెట్టినప్పుడు నేను దానియేలు ఉపవాసము ఆరంభించిన 4 రోజులకు ఆమెకూ సంబంధం కుదిరించాడు. ఒకరోజు మందిరానికి వచ్చి దేవా, ఇంకా వివాహామునకు 4 రోజులు మాత్రమే ఉన్నవి. మావద్ద డబ్బు లేదు అని ప్రార్థన చేసికొని మందిరములో వాగ్దానము తీసికున్నప్పుడు నేను మీతోకూడా నడుతును మీకు దేవుడనైయుందును అనే మాటద్వారా దేవుడు నాతో మాట్లాడాడు. అప్పుడు నాకు చాలా ధైర్యము వచ్చింది. అమ్మగారు నన్ను పిలిచి ఆశీర్వదించి కానుక చేతిలో పెట్టి చెల్లికి చీర, కొబ్బరినూనె, బైబిలు ఇచ్చి దీవించి పంపారు. దేవుడు నేను ఊహించిన దానికంటే అద్భుతముగా వివాహము జరిగించాడు. దేవుడు గొప్పకార్యం చేశాడు. దేవుడు ఏ కొరత లేకుండా నాకు సహాయము చేశాడు. దేవునికి మహిమ కలుగునుగాక. ప్రార్థించి ఆశీర్వదించి సహాయముచేసిన అమ్మగారికి మా వందనములు.

**4. ఆంథోని, మెదక్:** నాకు ఉద్యోగము లేనప్పుడు నేను యు.పి.ఎఫ్. సంఘానికి వచ్చి 2,3 సార్లు అమ్మగారితో ప్రార్థన చేయించుకొన్నాను. దేవుడు నా ప్రయత్నాన్ని విజయవంతము చేసి నాకు ఉద్యోగము అనుగ్రహించాడు. నేను ఐ.టి.ఐ. డిప్లొమా ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్ చేశాను. ఒక కంపెనీలో ఇంటర్వ్యూకు వెళ్లినప్పుడు ఇన్‌ఛార్జ్ పోస్ట్ లేదు; ఆపరేటర్ పోస్ట్ ఖాళీగా ఉంది చేస్తావా అంటే సరే అన్నాను. దేవుని కృపనుబట్టి మేడ్చల్‌లోని ఒక మంచి కంపెనీలో నాకు ఉద్యోగము లభించింది. దేవునికి స్తోత్రములు, ప్రార్థించిన అమ్మగారికి నా వందనములు.

**5. శిరోమణి, కాచిగూడ:** దేవుడు నన్ను ఎక్కడినుండో యు.పి.ఎఫ్. విశ్వాసుల గుంపులోకి నడిపించాడు. నాకు ఆదరణ, మంచి వాక్యంతో కడుపునింపే అమ్మగారిని ఇచ్చాడు. దేవుడు నాకు 'నా శత్రువుల చేతిలో నుండి విడిపించెదను' అనే వాగ్దానము ఇచ్చాడు. దేవుడు నాకు ఎంతో మేలు చేశాడు. అమ్మగారి మాటలన్నీ నా హృదయంలో భద్రపరచుకొంటాను. 2013వ సంవత్సరంలో ఒక సమస్యతో యు.పి.ఎఫ్.కు వచ్చినప్పుడు అమ్మగారు, సంఘము ప్రార్థించారు. ఇప్పుడు మూడు పువ్వులు–ఆరుకాయలుగా ఫలించాను. దేవుడు నన్ను ఎంతో ఉన్నత స్థానంలో ఉంచాడు. 3 సంవత్సరాల పాపతో ఇక్కడికి వచ్చినప్పుడు అమ్మగారు చక్కని పాప అని ప్రార్థించారు. ఆమె యు.పి.ఎఫ్. సంఘములో దేవునిలో ఎదుగుతూ ఫలిస్తుంది. నేను – నా కుమార్తె ఎం.బి.ఎ. పూర్తి చేసి ఉద్యోగంలో చేరాక వివాహం చేద్దామనుకున్నాను. కాని అనుకొనని రీతిగా నీ సరిహద్దులు విశాలము చేసెదను. శుభము కలుగును అను దేవుని వాగ్దానము నెరవేర్చుగా దేవుడు గొప్పకార్యం చేశాడు. మా కుటుంబములో అందరియెదుట నా కుమార్తె మౌనిక వివాహము ఫిలిప్ సునీల్ రాజ్‌తో ఘనంగా జరిగించాడు. నా కుమార్తెకు యు.పి.ఎఫ్. సంఘమునుండి వివాహ సంబంధము వచ్చినప్పుడు నా స్వజనుల వద్ద కాక యు.పి.ఎఫ్. సంఘములో అమ్మగారిద్వారా వివాహం జరగాలని ప్రార్థించుకొన్నాను. యు.పి.ఎఫ్. ఆధ్వర్యంలో అమ్మగారిద్వారా 24.10.2018న నా కుమార్తె వివాహము జరిగించి నా హృదయవాంఛ తీర్చిన దేవునికి స్తోత్రములు. అమ్మగారికి మా వందనములు.

**6. దీపిక:** నేను 10వ తరగతి చదువుతున్నప్పటినుండి యు.పి.ఎఫ్. సంఘానికి వస్తున్నాను. అమ్మగారు ప్రకటించినట్లుగా అక్టోబర్ 1, 2018 నుండి నవంబర్ 9,2018 వరకు యు.పి.ఎఫ్.లో 40 రోజుల ఉపవాస ప్రార్థనలు జరిగినవి. ఆ ప్రార్థనలు అయిపోయాక నాకు మంచి వివాహ సంబంధం వచ్చి 11.12.2018న నా వివాహము రెవ. జాకబ్ గారితో ఘనంగా జరిగింది. యు.పి.ఎఫ్. సంఘం విడచి వెళ్తున్నానని బాధగా ఉంది కాని అమ్మగారు చెప్పిన వాక్యంద్వారా బలపడ్డాను. ఇమ్మానుయేలైన దేవుడు ఏ కార్యం చేసినా, ఎక్కడున్నా తోడైయుంటాడని విశ్వసిస్తున్నాను.

**భర్త రెవ. జాకబ్:** నేను యు.పి.ఎఫ్. సంఘము, అమ్మగారు చెప్పిన మాటలద్వారా ఎంతో ఆశీర్వదింపబడ్డాను. యు.పి.ఎఫ్. సంఘ సభ్యురాలైన దీపికని నా జీవితభాగస్వామిగా చేసికోవడం నాకు చాలా ఆశీర్వాదకరం. ఆమె చిన్నప్పటినుండి అమ్మగారి దగ్గర పెరుగుతూ, దేవునిలో ఎదగడం నాకు ఆశీర్వాదకరం. నేను దాదాపు 2 సంవత్సరాలనుండి నా జీవితభాగస్వామికొరకు ప్రార్థించాను. ఎన్నో ఉపవాస ప్రార్థనలు జరిగినవి. అయితే దేవుని ప్రణాళిక చొప్పున యు.పి.ఎఫ్. సంఘ సభ్యురాలైన దీపికను, నన్ను కలిపాడు. అంతేకాదు దీపిక వాళ్ల వంశములో నేను మొదటి పాస్టర్ అయినందుకు దేవునికి మహిమ చెల్లిస్తున్నాను. అమ్మగారికి మా వందనములు.

**7. రాధ:** మేము యు.పి.ఎఫ్.కు వచ్చి ఎన్నో ఆశీర్వాదములు, మేళ్లు పొందాము. యు.పి.ఎఫ్. సంఘానికి రావడంవలన దేవుడు నా చదువుల విషయంలో, వివాహ విషయంలో, పాప విషయంలో ఎన్నో గొప్ప కార్యాలు జరిగించాడు. నేను ప్రతిసారి దేవా, నాకు ఒక గవర్నమెంట్ జాబ్ కావాలని ప్రార్థించేదాన్ని. అయితే దేవుడు నాపట్ల అద్భుతకార్యం జరిగించాడు. డిగ్రీ కాలేజీలలో లెక్చరర్ పోస్టులు పడినప్పుడు నేను అప్లై చేసికొన్నాను. కాని ప్రిలిమినరీ పరీక్షలప్పుడు నాకు డెలివరీ జరిగింది. పాపకు 21 రోజులు. నేను ఏమీ చదవలేని పరిస్థితి. అయితే నేను - దేవా, నా బలము, జ్ఞానము, శక్తి కాదు; నీవే నా పక్షమున కార్యము జరిగించు అని ప్రార్థన చేసి పరీక్ష వ్రాశాను. వేల మందిలో 1:15 శాతం ఎన్నిక చేసినప్పుడు దేవుడు నాకు గొప్ప విజయం అనుగ్రహించాడు. మెయిన్స్ పరీక్షలప్పుడు నెల వయస్సున్న పాపతో దేవునిపై భారంవేసి దేవునిపై నమ్మకం ఉంచి చదివాను. అయితే దేవుడు నాకు మెయిన్స్‌లోకూడా విజయం ఇచ్చాడు. వెరిఫికేషన్, ఇంటర్వ్యూలోకూడా దేవుడు సహాయం చేశాడు. ఇంటర్వ్యూకు ముందు అమ్మగారితో ప్రార్థన చేయించుకొన్నాను. అమ్మగారు దేవా, ఉద్యోగం ఇచ్చినందుకు స్తోత్రం అని దేవుని ప్రార్థించారు. అప్పుడు నాకు చాలా ధైర్యం వచ్చింది. అయితే ఏదో ఒకరకంగా నాకు ఉద్యోగం వస్తే చాలు ఎన్ని మార్కులు వచ్చినా సరే అని నేను అనుకున్నాను. కాని దేవుడు నిజంగా అడుగువాటన్నిటి కన్నా ఊహించువాటన్నిటి కన్నా అత్యధికంగా అనుగ్రహించే దేవుడు గనుక నన్నెంతో ఆశీర్వదించి మెరిట్ మార్కులతో 10 మంది లోపలే నా పేరు ఉంచాడు. అందునుబట్టి దేవునికి స్తోత్రము. నాకొరకు ప్రార్థించిన అమ్మగారికి మంచి సహవాసంకొరకు వందనములు.

**8. కృప, సరూర్‌నగర్:** నేను 4వ తరగతి చదువుతున్నప్పటినుండి యు.పి.ఎఫ్.కి వస్తున్నాను. సండేస్కూల్‌లోను, యూత్ ఫెలోషిప్‌లోను ఆత్మీయంగా ఎదిగాను. నా చదువు పూర్తయిన తర్వాత యు.పి.ఎఫ్. లో స్టాఫ్‌గా చేరాను. ఆ తర్వాత దేవుడు నాకు మంచి ఉద్యోగము అనుగ్రహించాడు. తర్వాత యు.పి.ఎఫ్.లో వాలంటీర్‌గా ఉన్నాను. అయితే అమ్మగారు నా వివాహవిషయంలో ఎంతో ప్రార్థించారు. 2017వ సంవత్సరంలో 40 రోజుల సిలువధ్యానాల్లో అమ్మగారు ప్రతిరోజు నా తలపై చెయ్యిపెట్టి ప్రార్థించారు. మరియు అమ్మగారు వచ్చే సంవత్సరంలో నీ పెళ్లి అవుతుంది, సంవత్సరము తిరిగేలోపు నీవు బిడ్డనెత్తికొనిరావాలి అని అన్నారు. అది అక్షరాలా అలాగే నెరవేరింది. దేవుడు అందరి ప్రార్థన ఆలకించి మంచి సంబంధము అనుగ్రహించాడు. 9.8.2017న దేవుడు మా వివాహాన్ని ఘనంగా జరిగించాడు. అమ్మగారు మమ్మును ఆశీర్వదించి గర్భఫలముకొరకు ప్రార్థించారు. దేవుడు నా గర్భము తెరచాడు. అయితే సర్విక్ లెంత్ చిన్నగా ఉందని కుట్లు వేశారు. అయితే 7వ నెలలో చెకప్‌కు వెళ్లినప్పుడు కుట్లు జారిపోయినవి. రెస్ట్ తీసికోకుంటే ఎప్పుడైనా డెలివరీ అయిపోతుందని చెప్పారు. మేము అమ్మగారి దగ్గరకు వచ్చి ప్రార్థన చేయించుకొన్నాము. అమ్మగారు కడుపుపై నూనెరాచి ప్రార్థించి తన శాలువా కప్పి పంపించారు. అమ్మగారు చెప్పినట్లు నేను దేవుని నామములు, వాగ్దానములు చదివి దేవుని స్తుతించాను "ఆయన నీకు సంపూర్ణమైన బహుమానమిచ్చును." - రూతు 2:12 అనే వాక్యము వ్రాశాను. దేవుడు అద్భుతముగా 7వ నెల నుండి 9వ నెల వరకు మంచి ఆరోగ్యంతో కాపాడాడు. చివరకి ఫ్లూయిడ్ లెవల్స్ తగ్గిపోయినవని ఆపరేషన్ చేయాలని చెప్పారు. బేబి కదలికలు గమనిస్తూ ఉండండి, మేమైతే హోప్ ఇవ్వలేము ఫ్లూయిడ్ లెవల్స్ నిల్ అయినవని చెప్పారు. మేము యు.పి.ఎఫ్. మందిరానికి ఫోన్ చేసి విన్నపము తెలియజేశాము. అందరూ ప్రార్థించారు. నేను అప్పటికే ఆహారము తీసికొన్నాను గనుక ఆపరేషన్ అయితే చేస్తాముగాని చాలా సమయం పడుతుందని చెప్పారు. నేను ప్రతిరోజు నామములు, వాగ్దానములు చదివాను పాటలు పాడుకొన్నాను. అమ్మగారు, సంఘము నా తల్లి అందరూ ప్రార్థించారు. దేవుడు అందరి ప్రార్థన ఆలకించి ఆపరేషన్ విజయవంతము చేసి ఆరోగ్యకరమైన మగబిడ్డను 14.12.18న అనుగ్రహించాడు. అమ్మగారు 06.01.2019 ఆదివారము రోజు మా బాబును ఆశీర్వదించి 'సామ్యేల్ సంహిత్' అని నామకరణము చేశారు. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి మా వందనములు.

**9. లక్ష్మి, నిజాంపేట:** నేను ప్రతిరోజు అమ్మగారి జీవపుమాటలు అనే టి.వి. కార్యక్రమము చూస్తాను. అమ్మగారి వర్తమానములద్వారా చాలా బలపడ్డాను. 2017వ సంవత్సరంలో యు.పి.ఎఫ్.లో జరిగిన సిలువధ్యానాలప్పుడు నేను కానుక సమర్పించాను. ఆ వెంటనే దేవుడు అద్భుతముగా ఇల్లు కట్టుకోవడానికి మా అత్తమ్మ వాళ్ల ద్వారా 5,00,000/- రూపాయలు అనుగ్రహించాడు. మేము అస్సలు ఊహించలేదు. మరియు దేవుడు తన వాగ్దానములద్వారా నన్ను బలపరుస్తూ వచ్చాడు. మొదట నా భర్త గారు ఇతరుల మాటలు విని నాకు విడాకులు ఇస్తానన్నాడు. బాధతో ప్రార్థిస్తే దేవుడు 'నేను నీ ముందర నడచెదను' అనే మాటద్వారా మాట్లాడాడు. నా భర్త ఎంత కోపముతో వచ్చాడో అంత నెమ్మదిగా ఉండి వెళ్లిపోయాడు. మాకు ఒక పాప జన్మించింది. తర్వాత గర్భముతో ఉన్నప్పుడు దేవుడు వాక్యంద్వారా కుమారుడే కలుగుతాడని మాట్లాడాడు. నాకు నొప్పులు వచ్చే ముందురోజు నేను చదివిన వాక్యభాగము నుండి 'లాజరును లేపినట్టు మరణంనుండి అతని లేపుతాను' అని దేవుడు మాట్లాడాడు. నాకు నార్మల్ డెలివరీ జరిగింది గాని బాబుకు విసర్జన సరిగ్గా లేక 3వ నెలలో, 6వ నెలలో బాబుకు సర్జరీ చేయాలన్నారు. మొదటి సర్జరీ అప్పుడు హోప్ ఇవ్వలేమని చెప్పారు. మరణకరమైన వ్యాధి అయినా దేవుడు వాక్యంద్వారా బలపరచి ధైర్యపరచి ఆ వాక్యాని నెరవేర్చాడు. బాబును సజీవునిగా ఉంచాడు. నా ప్రవర్తనలోని మంచి తేడానుబట్టి నా భర్తగారుకూడా కొద్దికొద్దిగా దేవుని తెలిసికొంటున్నాడు. దేవునికి స్తోత్రములు, అమ్మగారికి వందనములు.

**10. శిరీష, మియాపూర్:** నేను అమ్మగారి జీవపుమాటలు టి.వి. కార్యక్రమాలద్వారా ఆత్మీయంగా ఆశీర్వదింపబతుతున్నాను. నేను ఉద్యోగ నిమిత్తం హైదరాబాద్‌లో ఉన్నప్పుడు దేవుని తెలిసికొన్నాను. తర్వాత నాకు వివాహము జరిగింది. 2010వ సంవత్సరంలో నేను 6 నెలల గర్భిణిగా ఉన్నప్పుడు అబార్షన్ (గర్భస్రావము) అయ్యింది. 2012వ సంవత్సరంలో పాప జన్మించింది. తర్వాత వెంటనే గర్భము వచ్చింది. నా ఆరోగ్యము సరిగ్గా లేదు డాక్టర్లు సంవత్సరమైనా రెస్ట్ తీసికోవాల్సింది, ఇంత త్వరగా పిల్లలు, గర్భము ఎందుకు? తీయించుకోమని సలహా ఇచ్చారు. నేను మోకరించి ప్రార్థిస్తే దేవుడు ఎందుకు ఏడుస్తున్నావు? నేనున్నానుకదా! అని మాట్లాడితే నేను ఉంచుకొంటానని చెప్పాను. డాక్టర్ బెడ్‌రెస్ట్ చెప్పారు. నేను మా అమ్మవాళ్లింటికి వెళ్లిపోయాను. 3వ నెలలో నాకు చికెన్‌పాక్స్ వచ్చింది. అప్పుడుకూడా చికెన్‌పాక్స్ వస్తే బేబి సరిగ్గా పుట్టదు, అంగవైకల్యంతో పుడుతుంది, గనుక గర్భము తీసేసుకోండి అని చెప్పారు. 5వ నెలలో మా అమ్మగారింట్లో, అత్తగారింట్లో వివాహములు జరిగితే అటూ ఇటూ తిరిగినందున నొప్పి వస్తే బేబి తిరగడం లేదని హాస్పిటల్‌లో చేర్చారు. డాక్టర్స్ రిపోర్ట్స్ చూసి చికెన్‌పాక్స్ వచ్చినా ఎందుకు గర్భము తీయించుకోలేదని తిట్టారు. మాయజారి బేబి క్రిందికి వచ్చింది. 2 రోజులకు ఒకసారి హాస్పిటల్‌కు

వెళ్తున్నాము. బేబి బరువు 2 కిలోలు మాత్రమే ఉంది. ఎవరిని ఇచ్చినా ఆరోగ్యంగా ఇవ్వమని దేవుని ప్రార్థించాను. సర్జరీ జరిగింది. దేవుని కృపనుబట్టి ఏ వెంటిలేషన్ అవసరం లేదు. ఏ సమస్యలేదు. దేవుడు 2014 వ సంవత్సరములో ఆరోగ్యకరమైన మగబిడ్డను అనుగ్రహించాడు. అంత బలహీనతలోకూడా 3 నెలలు బాబుకు పాలు ఇవ్వగలిగాను. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**11. బి.డి. వరప్రసాద్:** నేను యు.పి.ఎఫ్. సంఘానికి వచ్చి ఆత్మీయంగా కుటుంబపరంగా మేళ్లు పొందాను. దేవుడు నా ఉద్యోగ విషయంలో సహాయము చేశాడు. నేను కార్పొరేషన్ బ్యాంక్‌లో 37 సంవత్సరాల సర్వీస్ చేసి 30.12.2018న రిటైర్డ్ అయ్యాను. 60 సంవత్సరాల నా జీవిత యాత్రలో 37 సంవత్సరాల ఉద్యోగ నిర్వహణలో దేవుడు కాపాడి, రాకపోకల్లో, ఉద్యోగంలో ప్రమోషన్స్ విషయంలో సహాయము చేశాడు. నాపట్ల, నా పిల్లలపట్ల దేవుడు కనుపరచిన మేళ్లు, ఈవులు, ఇచ్చిన క్షేమమునుబట్టి దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**12. హెప్సిబా, కంచన్‌బాగ్:** నా కూతురు టీచర్. నా అల్లుడు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. వారికి 8 సంవత్సరాల పాప ఉంది. అయితే 2018 డిసెంబర్ 7 న మా అల్లుడు మదన్‌మోహన్ (45 సంవత్సరాలు) బి.పి. హై అయి బ్రెయిన్‌లో నరాలు చిట్లి కుప్పకూలాడు. హాస్పిటల్‌కు తీసికెళ్తే వాళ్లు యశోద హాస్పిటల్‌కు వెళ్లమన్నారు. అక్కడ నోట్లోనుండి నురగలు వచ్చి, ఫిట్స్ వచ్చినవి. వాళ్లు స్కాన్ చేసి మెదడులో నరాలు చిట్లి రక్తము గడ్డ కట్టింది. అరగంటలో ఆపరేషన్ చేయాలి. రూ|| 50,000/- ఖర్చు అవుతుందన్నారు. ఆపరేషన్ చేసి 15 రోజులు వెంటిలేటర్‌పై ఉంచారు. అతను బ్రతుకుతాడని చెప్పలేమన్నారు. మేము యు.పి.ఎఫ్. ప్రార్థన గోపురానికి ఫోన్ చేసి ఆపరేషన్ అయ్యింది, బ్రతుకుతాడో లేదో ప్రార్థించమన్నాము. వారు ప్రార్థించి ఏమీకాదు, అతను బ్రతుకుతాడు. మీరు వచ్చి సాక్ష్యం చెబుతారన్నారు దేవుడతన్ని బ్రతికించాడు. ఇప్పుడతని ఆపోలో హాస్పిటల్‌కు మార్చారు. దేవుని బిడ్డలు ప్రార్థించారు. దేవుడతని ప్రాణం నిలబెట్టాడు. పూర్ణస్వస్థతకొరకు ప్రార్థించగలరు. దేవుని నామమునకే మహిమ కలుగునుగాక. అమ్మగారికి వందనములు.

**13. రోషిణి:** 2018 డిసెంబర్ నుండి నేను ఉద్యోగం కోసం ప్రార్థిస్తున్నాను. యు.పి.ఎఫ్. సంఘములో ప్రార్థన విన్నపము తెలియజేశాను. వారు ప్రార్థించారు. నేను చాలా రోజులు చాలా ఆఫీసులు తిరిగి నా రెస్యూమ్ ఇచ్చాను. 2018 డిసెంబర్‌లో శుక్రవార ఉపవాస ప్రార్థనలో **"భయపడకు"** నీ ప్రార్థన వినబడింది అనే వాక్యము చెబుతుంటే ఏడుస్తూ వాక్యం విన్నాను. ఇంటికి వెళ్లి ఏడుస్తూ ప్రార్థించాను. అప్పుడు నాలోని టెన్షన్ అంతా పోయింది. తర్వాత సేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఇంటర్వ్యూ ఉందని నా ఫోన్‌కు మెసేజ్ వచ్చింది. సాయంత్రానికల్లా నన్ను రిక్రూట్ చేసికొన్నారు. వారంరోజులు ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగం ఇచ్చారు. నేను చాలా సమస్యలతో ఉద్యోగం వెదకుతూ మందిరానికి వచ్చాను. మంచి ఆర్గనైజేషన్ (ఎస్.బి.ఐ.)లో ఉద్యోగంతో దేవుడు నన్ను ఆశీర్వదించాడు.

మరియు 31.12.2018 రాత్రి నాకు కడుపు నొప్పి వస్తూ పోతూ ఉంది. తర్వాత నొప్పి చాలా తీవ్రమైపోయింది. నూతన సంవత్సరం చర్చికి వెళ్లాలని ప్రార్థిస్తే 2 నిమిషాల్లో కడుపునొప్పి తగ్గిపోయింది. మేము అత్యవసర పరిస్థితివలన ఇల్లు ఖాళీ చేయవలసి వచ్చింది. ఒకచోట అడ్వాన్స్ కట్టాము గాని అక్కడ మొదటి తారీఖులోపు మిగిలిన మొత్తము కట్టాలన్నారు. నాకు 15 తారీఖు వరకు జీతము రాదు. నెలంతా టెన్షన్ పడ్డాము. దేవుని కృపనుబట్టి మేము ఖాళీ చేసిన ఇంటి ఓనర్‌ను అడిగాము. దేవునికృపనుబట్టి వాళ్లు ఆ యింటికి టూలెట్ బోర్డ్ పెట్టలేదు. ఆ ఓనర్ అంగీకారముతో తిరిగి అదే ఇంటికి వచ్చాము. మా కార్యాలు నెరవేర్చిన దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**14. లావణ్య, పార్శిగుట్ట:** నేను యు.పి.ఎఫ్. సంఘానికి 2018వ సంవత్సరమునుండి వస్తూ ఆత్మీయంగా బలపడుతున్నాను. అమ్మగారు నా కొరకు ఎన్నో ప్రార్థనలు చేశారు. నేను గర్భముతో ఉన్నప్పుడు అమ్మగారు అనేకసార్లు నాకు మంచి ప్రసవము జరగాలని ప్రార్థించారు. అమ్మగారు **"యెహోవా స్వరము లేళ్లను ఈనజేయును."** – కీర్తన 29:9 అనే వాగ్దానమును వెయ్యిసార్లు వ్రాయమన్నారు. నేను అలాగే వ్రాశాను. మరియు దేవుని నామములు చదివి స్తుతించాను. దేవుడు కృపచూపాడు. నవమాసములు ఏ కాంప్లికేషన్స్ రాకుండా కాపాడి సుఖప్రసవంద్వారా మగశిశువును అనుగ్రహించాడు. అమ్మగారు మా బాబుకు **"విజయ్ డానియేల్"** అని నామకరణం చేశారు. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**15. భూపతి అఖిల్, రాంనగర్:** నేను 2013వ సంవత్సరమునుండి యు.పి.ఎఫ్.కి వస్తూ ఆత్మీయంగా బలపడుచున్నాను. 2016వ సంవత్సరము నుండి యు.పి.ఎఫ్. వాలంటీర్‌గా ఉండడానికి దేవుడు కృపచూపాడు. నాకు 2018 నవంబర్ చివరి వారంలో జ్వరం వచ్చి వాంతులు అవుతూ చాలా ఇబ్బంది అయ్యింది. యు.పి.ఎఫ్. సంఘములో ప్రార్థన చేయించుకొని మా ఇంటికి వెళ్లిపోయాను. తీవ్రమైన జ్వరం వచ్చింది. ప్రాథమిక చికిత్స చేయించుకొన్నాను. జ్వరము తగ్గకపోయేసరికి మా నాన్నకు అనుమానం వచ్చి హాస్పిటల్‌కి తీసికెళ్లాడు. అక్కడ రక్తపరీక్ష చేస్తే ప్లేట్‌లెట్స్ కౌంట్ 30,000 మాత్రమే ఉంది. రాత్రి ట్రీట్‌మెంట్ చేశారు కాని మరుసటి రోజుకు 18,000 అయ్యింది. తెల్లరక్తకణాలు చాలా తక్కువ (2000) ఉన్నాయి. రక్తము ఎక్కించాలి లేకుంటే మనిషి బ్రతకడు అన్నారు. 5 రోజులు ఐ.సి.యు.లో ఉన్నాను. ఒక బాబు టైఫాయిడ్, డెంగ్యూతో ఇలాగే చనిపోయాడని చెప్పారు. అమ్మగారు, సంఘము నాకొరకు ప్రార్థిస్తున్నారు. నేను మా నాన్నతో – ఈ రోజు రాత్రివరకు మాత్రము చూడండి తెల్లవారేసరికి నాకు మంచిగా అయిపోతుంది; 2,3 రోజుల్లో ఇంటికి వెళ్లిపోతామని విశ్వాసముతో చెప్పాను. నాకు రక్తము ఎక్కించడానికి అన్నీ ఏర్పాటు చేశారు. కాని ఆ రాత్రి దేవుడు గొప్పకార్యం చేశాడు. ఆ మరుసటి రోజుకి నా ప్లేట్‌లెట్స్ కౌంట్ 30,000కి పెరిగింది. ఒక్కసారి కౌంట్ పెరిగిందంటే ఇక తగ్గవు. అలానే పెరుగుతూ ఉంటాయి. నన్ను అబ్జర్వేషన్‌లో ఉంచి ఐ.సి.యు. నుండి నార్మల్ వార్డ్‌కు మార్చారు. రెండు రోజుల్లో 18000 నుండి 30,000, 80,000, 1,20,000, 1,80,000 కు పెరిగి నార్మల్ స్థాయికి వచ్చింది. యు.పి.ఎఫ్. నుండి ఒక వాలంటీర్‌ను పంపించారు. అతను పండ్లు ఇచ్చి ప్రార్థించి వెళ్లాడు. యు.పి.ఎఫ్. నుండి అమ్మగారు ప్రార్థిస్తున్నారని చెబితే నాకు బలం వచ్చింది. నాకోసం ప్రార్థించుటకు వచ్చినవారిని అక్కడి రోగులందరు వారికొరకు కూడా ప్రార్థించమని కోరారు. నాద్వారా అక్కడ దేవుని కార్యాలు జరిగినందుకు డెంగ్యూ, టైఫాయిడ్‌నుండి నాకు స్వస్థత అనుగ్రహించినందుకు దేవునికి స్తోత్రములు. నాకొరకు ప్రార్థించిన అమ్మగారికి వందనములు.

**16. స్వరూప, రాంనగర్:** మా అక్క కొడుకు రిచర్డ్ (37 సంవత్సరాలు) ఇంటినుండి వెళ్లిపోయి వారము రోజులౌతుంది. ఎటువెళ్లిపోయాడో తెలియదు. మంచి అబ్బాయి. పి.జి. పూర్తి చేశాడు. మంచి ఇంటలిజెంట్. కొందరు స్నేహితులు అసూయతో అతనికి నెగటీవ్ మాటలు చెప్పి క్రుంగదీశారు. దాంతో డిప్రెషన్‌లోకి వెళ్లాడు. వారి మాటలే తరచు గుర్తుచేసికొని బ్రతకడము వ్యర్థము. నా తలిదండ్రులకు భారము అనుకొనేవాడు. అయితే అతను ఇంటినుండి వెళ్లాక ఏ సమాచారము లభించక మేము ఎంతో ఆందోళనకు గురయ్యాము. ఎన్నో ప్రయత్నాలు చేశాము. ఏ ప్రయత్నము ఫలించలేదు. అమ్మగారికి చెబితే అమ్మగారు భారంగా ప్రార్థించారు. పాస్టర్లు, యు.పి.ఎఫ్. ప్రార్థనవీరులు ప్రార్థించారు. దేవుడు అతని క్షేమంగా కాపాడి వారంరోజుల తర్వాత 5.1.2019న మధ్యాహ్నం 11:45 నిమిషాలకు ఇంటికి నడిపించాడు. దేవుని నామమునకే మహిమ కలుగును గాక. అమ్మగారికి, పాస్టర్లకు, యు.పి.ఎఫ్. సంఘానికి మా వందనములు.

**17. మణెమ్మ, విద్యానగర్:** 2018 నవంబర్‌లో మా కుమార్తెయొక్క బాబుకి బాగా జ్వరము వచ్చింది. హాస్పిటల్‌లో చూపిస్తే డెంగ్యూ వచ్చే సూచనలు ఉన్నాయి. గనుక బాబుకి అడ్మిట్ చేయాలని డాక్టర్స్ చెబుతున్నారని చెప్పారు. అమ్మగారికి చెబితే బాబుకి ఏమీ కాదు అని చెప్పి ప్రార్థించి ప్రార్థన నూనె ఇచ్చారు. మేము అది బాబుకు రాశాము. 3 రోజులు హాస్పిటల్‌లో అడ్మిట్ చేశాము. ప్లేట్‌లెట్స్ కౌంట్ తక్కువగా ఉంది కాని అమ్మగారు సంఘము ప్రార్థనవలన ప్లేట్‌లెట్స్ కౌంట్ పెరిగితే బాబుని డిశ్చార్జ్ చేశారు. వ్యాధి మమ్మును భయపెట్టింది. కాని ప్రార్థనద్వారా దేవుడు నార్మల్ రిపోర్ట్స్ అనుగ్రహించాడు. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**18. వసుంధర:** నేను 4 సంవత్సరాలుగా యు.పి.ఎఫ్.సంఘానికి వస్తున్నాను. మా మరిదివాళ్లు చెబితే ఉపవాస ప్రార్థనలకు వచ్చాను. నాకు 3,4 నెలలనుండి జీతము ఆపేశాడు. ఉపవాస ప్రార్థనకు వచ్చి ప్రార్థించాను. దేవుని వెయ్యినామముల పుస్తకము చదివి దేవుని స్తుతించాను. అప్పుడు 2 రోజుల్లో 50,000/- రూపాయలు, ఆ తర్వాత 10,000/- రూపాయలు తర్వాత 1,70,000 రూపాయలు జీతము మరియు ఇన్‌సెంటీవ్స్ వచ్చేశాయి. నేను ప్రతి రోజు ఉదయం లేచి దేవుని నామముల పుస్తకము చదివి ప్రార్థిస్తాను. దేవుని నామములు చదివి చాలా ఆశీర్వాదములు పొందాను. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**19. జయ క్రిష్టఫర్, యూసఫ్‌గూడ:** నవంబర్ 2018లో మా మనవడు రయాన్ (19 సం॥రాలు) కి రెండు రోజులుగా డెంగ్యూ వచ్చి ప్లేట్‌లెట్స్ 43,000కు పడిపోవడం వల్ల కోయంబత్తూర్‌కు పంపుచున్నామనే వార్త విన్నప్పుడు మాకు, మా ఇద్దరు కుమారుల కాళ్లక్రింద భూమి కదిలినట్లు అనిపించింది. వెంటనే అమ్మగారికి ఫోన్ చేసి తెలియజేసినప్పుడు అమ్మగారు ప్రార్థించి ధైర్యం చెప్పారు. తర్వాత కౌంట్ 20,000 కి పడిపోయింది. తలలో ఇంటర్నల్‌గా రక్తస్రావం అవుతుంది, వైద్యులు మేము ఏమీ చేయలేమని చెప్పారు. మా చిన్న కుమారుడు బెంగుళూరునుండి, పెద్ద కుమారుడు హైదరాబాదునుండి అక్కడికి బయలుదేరారు. కాని సమయానికి ట్రెయిన్ లేదు. మేమెంతో భయపడిపోయాము. అమ్మగారు ప్రార్థించి ఆదరించారు. సంఘమంతా కలిసి ప్రార్థన చేశారు. అమ్మగారు ఫోన్‌లో ప్రార్థించి బాబుకు ధైర్యం చెప్పారు. నా చెయ్యిపట్టుకొని ప్రార్థిస్తూ ఆదరిస్తూ ప్రతి నిమిషం అమ్మగారికి మెసేజి ఇస్తున్నాము. అమ్మగారు ప్రార్థిస్తూ వచ్చారు రిప్లై ఇస్తున్నారు. అమ్మగారి ప్రార్థనతో బాబుకు ఏం కాదని ధైర్యం పొందుతున్నారు. ఇంట్లో కోడలు ఏడుస్తూ భయపడుతుంది. ప్రార్థన ఆలకించి దేవుడు బాబును అద్భుతముగా స్వస్థపరచాడు. మా కుమారులు మరుసటి ఉదయం డాక్టర్స్ పరీక్షిస్తే ప్లేట్‌లెట్స్ కౌంట్ 50,000 పెరిగిందని, ఇంకా పెరుగుతుందని మెసేజ్ ఇచ్చారు. ఆ మరుసటి రోజు 65,000 పెరిగిందని ఇంటికి పంపించారు. ఆ పరిస్థితిలో అమ్మగారి మాటలు మమ్మునెంతో బలపరచినవి. అమ్మగారి ప్రార్థన ఫలితంగా ఆ తర్వాత పరీక్షల్లో 2,78,000 కౌంట్ పెరిగింది. బాబు ఇప్పుడు బ్రతికి ఉన్నాడంటే అది అతనికి పునర్జన్మ. మా కోసం ప్రార్థించిన అమ్మగారికి వందనములు. అమ్మగారి ప్రార్థనకు ఫలితం ఇచ్చి సాక్షిగా ఉంచిన దేవునికి స్తోత్రములు.

**20. సునీత, రాంనగర్ :** మా అమ్మకు బాగోలేక గుండె నొప్పి వస్తే ఐ.సి.యు.లో చేర్చారు. వైద్యులు 5 రోజులవరకు ఏమీ చెప్పలేము అన్నారు. ఉపవాస ప్రార్థనలో ప్రార్థన విన్నపము తెలియజేశాను. దేవుని వెయ్యి నామముల పుస్తకము చదివి దేవుని స్తుతించాను. రాత్రంతా ప్రార్థిస్తే దేవుడు ఆమెను విడిపించి స్వస్థపరచాడు. జనరల్ వార్డుకు మార్చారు తర్వాత షుగర్ మాత్ర వేసికుంటే విరేచనాలు అవుతున్నాయని ఆపేశాము. మాత్రవేయడం ఆపేస్తే ఆహారం తినడం లేదు యు.పి.ఎఫ్.లో పాస్టర్‌తో ప్రార్థన చేయించుకున్నాక ఆహారం తీసికుంది. తర్వాత 2,3 రోజుల్లో మరల షుగర్ పెరిగి కోమాలోకి వెళ్తుందని చెప్పారు. నేను వెళ్లి దేవుని సన్నిధిలో ప్రార్థిస్తే దేవుడు ఆమెను స్వస్థపరచాడు. ఆమె మంచి ఆరోగ్యంతో హాస్పిటల్‌నుండి 9.11.2018న డిశ్చార్జ్ అయింది. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

## యు.పి.ఎఫ్. ఇతర సేవా కార్యక్రమాలు

- ☞ ప్రతి రోజు **"ఉదయకాల ప్రార్థన"** ఉ॥ 4 గం॥ల నుండి 7 గం॥ల వరకు
- ☞ ప్రతి ఆదివారము **"ప్రభాత ఆరాధన"** ఉదయము 6.00గం॥ల నుండి 9.00గం॥ల వరకు.
  స్థలము : యు.పి.ఎఫ్., రాంనగర్, హైదరాబాద్ - 20.
- ☞ ప్రతి ఆదివారము **"ఇంగ్లీషు ఆరాధన"** సాయంత్రం 4.00గం॥ల నుండి సా॥ 6 గం॥ల వరకు మరియు **"తెలుగు ఆరాధన"** సాయంత్రం 6.00గం॥ల నుండి రాత్రి 8.30 ని॥ల వరకు.
  స్థలము : ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్, జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్, హైదరాబాద్ - 500 044.
- ☞ ప్రతి ఆదివారము **"సండే స్కూల్"** ఉ॥ 7.00గం॥ల నుండి 9.00గం॥ల వరకు. మరియు సా॥ 4 గం॥ల నుండి 6 గం॥ల వరకు (స్థలము : యు.పి.ఎఫ్. విలాసములో)
- ☞ ప్రతి సోమవారము **"మెన్స్ ప్రేయర్ ఫెలోషిప్"** సాయంత్రం 6.00 గం॥ల నుండి 9.00 గం॥ల వరకు.
- ☞ ప్రతి సోమవారము **"తల్లుల సహవాసము"** సా॥ 6 గం.ల నుండి రా॥ 8.30 ని.ల వరకు.
- ☞ ప్రతి మంగళవారము **"ప్రార్థన కూడిక"** ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 1.00 గంట వరకు.
- ☞ ప్రతి బుధవారము **"క్వయర్ ప్రాక్టీస్"** సా॥ 6.00 గం॥ల నుండి రాత్రి 9.00 గం॥ల వరకు.
- ☞ ప్రతి గురువారము **"బైబిలుస్టడి"** సా॥ 6.00 గం॥ల నుండి రాత్రి 8.30 ని॥ల వరకు
- ☞ ప్రతి శుక్రవారము **"ఉపవాస ప్రార్థన"** ఉ॥ 4 గం॥ల నుండి ఉ॥ 7 గం॥ వరకు మరియు ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 1 గం॥ వరకు మరియు సా॥ 5.00 గం॥ల నుండి రాత్రి 8.30 ని॥ల వరకు. **రోగులకొరకు ప్రత్యేక ప్రార్థనలు చేయబడును.**
- ☞ ప్రతి శనివారము **"వృద్ధుల సహవాసము"** ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు. **"యౌవనస్థుల సహవాసము"** సా॥ 6.00 గం॥ల నుండి రాత్రి 8.30 ని॥ల వరకు.
- ☞ ప్రతి నెల మొదటి శనివారము **"సేవకురాండ్ర సదస్సు"** ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు.యు.పి.ఎఫ్. రాంనగర్‌లో
- ☞ ప్రతి నెల రెండవ గురు, శుక్ర, శనివారము మూడు రోజులు **"ప్రత్యేక ఉపవాస ప్రార్థనలు"** ఉ॥ 4 గం॥ల నుండి ఉ॥ 7 గం॥ల వరకు, ఉ॥ 10 గం॥ల నుండి మ॥ 2 గం॥ల వరకు, సా॥ 5 గం॥ల నుండి రాత్రి 9 గం॥ల వరకు యు.పి.ఎఫ్., రాంనగర్ విలాసములో జరుగును.
- ☞ ప్రతి నెల ఆఖరి బుధవారము **"సంపూర్ణ రాత్రి పార్థన"** రాత్రి 9.00 గం॥ల నుండి ఉ॥ 5.00 గం॥ల వరకు
  **స్థలము: సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్, సికింద్రాబాద్.**
- ☞ అవసరతల చొప్పున **గృహ కూడికలు, గృహ సందర్శనములు, రోగులకొరకు ప్రార్థనలు** జరుపబడును.

# పుస్తకములు & సి.డి. పరిచర్య

జాయ్ చెరియన్ గారు ప్రసంగించిన ప్రసంగములు సి.డి. రూపములో మీకు అందుబాటులో ఉన్నవి. యు.పి.ఎఫ్. ఆఫీసులో మీకు లభ్యమగును.

పోస్టుద్వారా పుస్తకములు కావలసినవారు పుస్తకాల వెలతోపాటు పోస్టల్ ఛార్జీ అదనంగా యం.ఓ. ద్వారా పంపగలరు.

**దేవుని వెయ్యి ఆదేశములు (1-300) (సి.డి.)** వెల రూ. 30/-
**నా ప్రాణ ప్రియుడు (వి.సి.డి. & సి.డి.)** వెల రూ. 30/-
**నూతన సంవత్సర తీర్మాణములు (వి.సి.డి.)** వెల రూ. 30/-
**క్రిస్మస్ వేడుకలు (డి.వి.డి.)** వెల రూ. 30/-
**కాపరి లక్షణములు (వి.సి.డి.)** వెల రూ. 40/-
**తల్లులకు హెచ్చరికలు (వి.సి.డి.)** వెల రూ. 40/-
**విశ్వాసి యాత్ర కీర్తనలు (MP3)** వెల రూ. 40/-
**దేవుడు కోరునది (వి.సి.డి.)** వెల రూ. 40/-
**దేవుని వెయ్యి నామములు (MP3)** వెల రూ. 40/-
**నిన్ను విడువను నిన్ను ఎడబాయను (వి.సి.డి.)** వెల రూ. 40/-
**నూతన సంవత్సరము - దిద్దుబాటు (వి.సి.డి.)** వెల రూ. 40/-
**శుభకరమైన ఆనవాలు (వి.సి.డి.)** వెల రూ. 40/-
**సిలువ ధ్యాన కీర్తనలు (MP3)** వెల రూ. 40/-
**నన్నాశ్రయించుడి, నన్నాశ్రయించినయెడల మీరు బ్రతుకుదురు (వి.సి.డి.)** వెల రూ. 40/-
**సంఘ పరిచర్యలో స్త్రీలు (వి.సి.డి.)** వెల రూ. 40/-
**మీరు లోకమునకు వెలుగైయున్నారు (వి.సి.డి.)** వెల రూ. 40/-
**క్రొత్త మనస్సు (వి.సి.డి.)** వెల రూ. 40/-
**పరలోక రాజ్యముయొక్క తాళపుచెవులు (వి.సి.డి.)** వెల రూ. 40/-
**బలిపీఠంమీద నిత్యం అగ్ని మండుచుండవలెను... (వి.సి.డి.)** వెల రూ. 40/-
**ప్రభువా! నాకు సహాయము చేయుము (వి.సి.డి.)** వెల రూ. 40/-
**ఆయన సమస్తమును మనకు అనుగ్రహించును (సి.డి.)** వెల రూ. 40/-
**ఈ నది ఎక్కడ పారును... (వి.సి.డి.)** వెల రూ. 40/-
**పక్షిరాజు విశ్వాసి (వి.సి.డి.)** వెల రూ. 50/-
**స్త్రీలు మౌనముగా ఉండవలెనా? 1 & 2 (వి.సి.డి.)** వెల రూ. 50/-
**ఇది మొదలుకొని నేను మిమ్మును ఆశీర్వదించెదను. (డి.వి.డి.)** వెల రూ. 50/-
**హృదయపరీక్ష (MP3)** వెల రూ. 60/-
**సంగీతముతో కూడిన 1000 దేవుని నామములు (సి.డి.)** వెల రూ. 100/-
**సంగీతముతో కూడిన 1000 దేవుని వాగ్దానములు (సి.డి.)** వెల రూ. 100/-

**<u>ఈ క్రింది పుస్తకములు కావలసినవారు మా చిరునామాను సంప్రదించండి :</u>**

**"దేవుని వెయ్యి నామములు" - Vol - I** వెల రూ. 100/-
1-100 ప్రసంగాల పుస్తకము (తెలుగు)
**"దేవుని వెయ్యి నామములు" - Vol - II** వెల రూ. 100/-
101-200 ప్రసంగాల పుస్తకము (తెలుగు)
**"దేవుని వెయ్యి నామములు" - Vol - III** వెల రూ. 100/-
201-300 ప్రసంగాల పుస్తకము (తెలుగు)
**"దేవుని వెయ్యి నామములు" - Vol - IV** వెల రూ. 100/-
301-400 ప్రసంగాల పుస్తకము (తెలుగు)
**"దేవుని వెయ్యి నామములు" - Vol - V** వెల రూ. 100/-
401-500 ప్రసంగాల పుస్తకము (తెలుగు)
**"దేవుని వెయ్యి నామములు" - Vol - VI** వెల రూ. 100/-
501-600 ప్రసంగాల పుస్తకము (తెలుగు)
**"దేవుని వెయ్యి నామములు" - Vol - VII** వెల రూ. 100/-
601-700 ప్రసంగాల పుస్తకము (తెలుగు)
**"దేవుని వెయ్యి నామములు" - Vol - VIII** వెల రూ. 100/-
701-800 ప్రసంగాల పుస్తకము (తెలుగు)
**"దేవుని వెయ్యి నామములు" - Vol - IX** వెల రూ. 100/-
801-900 ప్రసంగాల పుస్తకము (తెలుగు)
**"దేవుని వెయ్యి నామములు" - Vol - X** వెల రూ. 100/-
901-1000 ప్రసంగాల పుస్తకము (తెలుగు)
**"దేవుని వెయ్యి వాగ్దానములు" - Vol - I** వెల రూ. 100/-
1-100 ప్రసంగాల పుస్తకము (తెలుగు)
**"దేవుని వెయ్యి ఆదేశములు" - Vol - I** వెల రూ. 100/-
1-100 ప్రసంగాల పుస్తకము (తెలుగు)
**"దేవుని వెయ్యి ఆదేశములు" - Vol - II** వెల రూ. 100/-
101-200 ప్రసంగాల పుస్తకము (తెలుగు)
**"హృదయ పరీక్ష"** 40 ప్రసంగాల పుస్తకము (తెలుగు) వెల రూ. 150/-
**"అద్భుత కార్యములు" - Vol - I** వెల రూ. 100/-
**"అద్భుత కార్యములు" - Vol - II** వెల రూ. 100/-
**"అద్భుత కార్యములు" - Vol - III** వెల రూ. 100/-
**"విశ్వాసి యాత్ర కీర్తనలు"** (1000 పాటలు) వెల రూ. 150/-
**"జీవపు మాటలు" పుస్తకము** (తెలుగు) వెల రూ. 20/-
**"దైవిక స్వస్థత" పుస్తకము** (తెలుగు మరియు ఇంగ్లీషు) వెల రూ. 20/-
**"నన్ను మలిచిన నా దేవుడు"** జాయ్ చెరియన్‌గారి అనుభవసాక్ష్యము(తెలుగు) వెల రూ. 20/-
**"పక్షిరాజు" పుస్తకము** (తెలుగు మరియు ఇంగ్లీషు) వెల రూ. 20/-
**"రహస్య పాపములు" పుస్తకము** (తెలుగు) వెల రూ. 20/-
**"అమ్మ మాటలు" పుస్తకము** (తెలుగు) వెల రూ. 20/-
**"మండుచున్న కాగడ" పుస్తకము** (దేవుని పరిచర్యలో స్త్రీలు)(తెలుగు) వెల రూ. 20/-
**"తల్లి ఒప్పుకోలు" పుస్తకము** (తెలుగు) వెల రూ. 20/-
**"వెయ్యి నామములు" పుస్తకము** (ఇంగ్లీషు, తెలుగు &హిందీ) వెల రూ. 20/-
**"వెయ్యి వాగ్దానములు" పుస్తకము** (ఇంగ్లీషు మరియు తెలుగు) వెల రూ. 20/-
**"వెయ్యి ఆదేశములు" పుస్తకము** (ఇంగ్లీషు మరియు తెలుగు) వెల రూ. 10/-
**"నూతర సంవత్సర క్యాలెండరు"** (తెలుగు మరియు ఇంగ్లీషు) వెల రూ. 60/-


"నా నామమున మీరు నన్నేమి అడిగినను నేను చేతును." - యోహాను 14:14

**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF) నిర్వహించు**

## సంపూర్ణ రాత్రి ప్రార్థన

**అందరికీ ఆహ్వానము**

**తేది : 27 ఫిబ్రవరి 2019 (బుధవారం)**
**సమయము : రా॥ 9 గం॥ల నుండి ఉ॥ 5 గం॥ల వరకు**

**స్థలము : సెంటినరి బాప్టిస్ట్ చర్చ్, క్లాక్ టవర్ దగ్గర, సికింద్రాబాద్.**

RNI. No. APTEL 2007/24270



**మీకు మీ సెల్‌లో ప్రతి రోజు దేవుని వాక్యము కావలెనా?**

ప్రతి రోజు దేవుని వాగ్దానము SMS మీ సెల్‌ఫోన్‌లో పొందాలంటే ఈ ఫారమ్ పూర్తి చేసి ఈ దిగువ నున్న అడ్రస్ కు పంపండి. ఒక్క ఫారమ్ ఒక్క నెంబర్‌కే పరిమితం.

**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్**

**UNITED PEOPLE'S FELLOWSHIP (UPF)**

# 1-9-52/E/3, Ramnagar, Hyderabad - 500 020. Phone : **27624030/1**

Name / పేరు :____________________

Address
చిరునామా :____________________

____________________

____________________ PIN : | | | | | | |

Your Church Name
మీ సంఘము పేరు :____________________

Mobile Number for SMS subscription / SMS సభ్యత్వం కొరకు సెల్ నంబర్

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | | |

Date : ............................................ Signature

---

ప్రార్థించండి! **ప్రకటన** పాల్గొనండి!

**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)**

**1-9-52/E/3, రాంనగర్, హైదరాబాద్ - 20.**

**ఫోన్ : 040-27624030/31, 29704032**

**ప్రతి ఆదివారము**

## ఉదయకాల ఆరాధన

**ఉ॥ 6 గం॥ల నుండి 9 గం॥ల వరకు**

స్థలము : యు.పి.ఎఫ్., రాంనగర్ విలాసములో

మరియు

## సాయంకాల ఆరాధనలు

**ఇంగ్లీష్ : సా॥ 4 గం॥ల నుండి సా॥ 6 గం॥ల వరకు**

**తెలుగు: సా॥ 6 గం॥ల నుండి రాత్రి గం॥ 8-30 ని॥ల వరకు**

స్థలము : ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్,
జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్,
హైదరాబాద్ - 500 044. తెలంగాణ.

**అందరికీ ఆహ్వానము** - జాయ్ చెరియన్

---

**యు.పి.ఎఫ్. ఆధ్యాత్మిక టి.వి. కార్యక్రమము**

# "జీవపు మాటలు"

**కల్వరి** ఛానెల్‌లో

**ప్రతి రోజు ఉ॥ 5.30 గం॥లకు మరియు ఉ॥ 10.00 గం॥లకు**

**రక్షణ** ఛానెల్‌లో

**ప్రతి రోజు ఉ॥ 6.00 గం॥లకు**

**శుభవార్త** ఛానెల్‌లో

**ప్రతి రోజు సోమ నుండి శుక్రవారము వరకు ఉ॥ 8.00 గం॥లకు**

**ప్రతి శుక్రవారము మ॥ 2.30 ని॥లకు**

**ప్రతి శనివారము మ॥ 12.00 గం॥లకు**

**గాస్పెల్** ఛానెల్‌లో

**ప్రతి రోజు ఉ॥ 10.30 ని॥లకు మరియు రా॥ 7.00 గం॥లకు**

**ఆరాధన** ఛానెల్‌లో

**ప్రతి రోజు మ॥ 2.00 గం॥లకు**

జాయ్ చెరియన్ గారు దైవ వర్తమానమును అందించెదరు. వీక్షించి, దైవాశీర్వాదము పొందండి. ఈ కార్యక్రమము కొనసాగించుటకు ప్రార్థించండి, సహకరించండి.

ప్రభు సేవలో
– జాయ్ చెరియన్

మా చిరునామా :

**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)**

**# 1-9-52/E/3, రాంనగర్ ఈ-సేవ కు**
**ఎదురుగా ఉన్న గౌతమ్ హైస్కూల్ వీధి,**
**మూడవ కుడి మలుపు, రాంనగర్, హైదరాబాద్ -20.**
**ఫోన్ : 040-27624030 / 31, 29704032**

***VISIT US AT :***
***Email : joycherian@hotmail.com,***
**www. unitedpeoplesfellowship.org**

ఆడియో ద్వారా ప్రసంగాలు వినాలన్నా, దేవుని వెయ్యినామముల ప్రసంగములు మీరు ఇంగ్లీషు భాషలో చదువవలెనన్నా, మా వెబ్‌సైట్‌ను దర్శించండి

**www.unitedpeoplesfellowship.org**

**Owned, Edited, Printed & Published by : JOY CHERIAN, United People's Fellowship,**
**# 1-9-52/E/3, Opp. Ramnagar e-seva Gowtham High School Lane, Third Right Turn,**
**Ramnagar, Hyderabad - 500 020, (T.S.), INDIA. Ph : 040-27624030, 27624031**
Printed at : Sandhya Printing Works, # 1-7-1002/7/4/8, Ramnagar 'X' Road, Hyderabad - 500 020. Ph : 27619862

This document was created with the Win2PDF “print to PDF” printer available at
http://www.win2pdf.com

This version of Win2PDF 10 is for evaluation and non-commercial use only.

This page will not be added after purchasing Win2PDF.

http://www.win2pdf.com/purchase/